# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



'కొత్త ఎడ్యుకేషన్ పాలసీ'..
అధికారులకు కీలక ఆదేశాలిచ్చిన తెలంగాణ సీఎం రేవంత్

2


విజయవాడ | సంపుటి:13 | సంచిక:295 | ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

## ముప్పాళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,ముప్పాళ్ల :

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ఇవాళ్టి రోజుల్లో సెల్‌ఫోన్ అందరికీ అత్యవసర వస్తువుగా మారిందన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పాళ్లలో వెంకట్రావమ్మ ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. వారి కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకున్నారు. ఆలోచన విధానంలో మార్పు రావాలని సీఎం పేర్కొన్నారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నారు. జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని గుర్తు చేశారు.'2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చాం. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉంది. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని చంద్రబాబు వివరించారు. బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని చెప్పారు. తెలివితేటలతో పని చేస్తే కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో గుర్తింపు, గౌరవం కావాలని ప్రతిఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. సమాజానికి మనం ఉపయోగపడితే గుర్తింపు, గౌరవం దానంతట అదే వస్తుందని అన్నారు. పేదరికంలో ఉన్నవారు బంగారు కుటుంబంలో చేరవచ్చని వారిని మార్గదర్శులు ఆదుకుంటారని పేర్కొన్నారు. బాగా పనిచేసిన మార్గదర్శులను గుర్తించి సన్మానిస్తానని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత ఇవ్వాల్సిన బాధ్యత సంపన్నులదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



మిగతా 2లో



## P4కు అనూహ్య స్పందన ..కొమ్మమూరు ఎత్తిపోతల నిర్మాణానికి ముందుకొచ్చిన ప్రసాద్ సీడ్స్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో పీ-4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. సొంత డబ్బులతో కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ ముందుకొచ్చింది. ఈ మేరకు లిఫ్ట్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు ఇస్తామని ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ ప్రసాద్ తెలిపారు. తద్వారా కొమ్మమూరు ఎత్తిపోతల నిర్మాణంతో కాకుమాను మండలంలో 5315 ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ కానుంది. రైతుల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ప్రసాద్ ఔదార్యాన్ని చంద్రబాబు అభినందించారు. ఇందులో భాగంగా ఆ సంస్థతో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం ప్రతిపాదిస్తున్న పీ-4 కార్యక్రమాన్ని ఏపీ సర్కార్ ఉగాది నాడు ప్రారంభించిన విషయం తెలిసిందే. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనంగా ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగు వర్గాల వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేయనుంది. ఈ సందర్భంగా పీ-4 లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. అదేవిధంగా swarnaandhrap4@ap.gov.in మెయిల్ ఐడీ, 8008944791 ఫోన్ నంబర్‌తో ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్‌నర్‌షిప్‌గా ఈ విధానం ఉండనుంది. తొలి దశలో దాదాపు 20 లక్షల మందికి లబ్ధి చేకూరేలా ప్రణాళికలు రూపొందించింది. సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలబడటమే పీ-4 ప్రధాన ఉద్దేశం. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమైన విధానం ఉండేలా చర్యలు చేపట్టింది.

మొదటగా ఏపీలోని 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్టుతో 5869 కుటుంబాలు లబ్ధి పొందుతాయి. మార్గదర్శి-బంగారు కుటుంబం నినాదంతో మంగళగిరికి చెందిన గొర్రెల కాపరి కడియం నరసింహ కుటుంబాన్ని తొలి బంగారు కుటుంబంగా, విజయవాడకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఇమ్మాన్యుయెల్ కుటుంబాన్ని రెండో బంగారు కుటుంబంగా ఎంపిక చేసింది. సమాజం ఇచ్చిన గుర్తింపుకు కృతజ్ఞతగా తిరిగి సమాజానికి ఏదోకటి చేయాలనే నినాదమే పీ-4 అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ దీనికోసం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## అమెరికా టారిఫ్ లపై చంద్రబాబు ఏమన్నారంటే..!

2

-ట్రంప్ టారిఫ్ ల ప్రభావం ఏపీపై కూడా ఉందన్న చంద్రబాబు
-ఆక్వా రంగం దెబ్బతినే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్య
-సూపర్ 6 హామీలను అమలు చేస్తామన్న సీఎం

## ఆయుధాలు వీడండి.. మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ: మావోయిస్టులు లొంగిపోయేలా చేసే గ్రామాలకు కోటి రూపాయల అభివృద్ధి నిధులు ఇవ్వనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. 2రోజుల పర్యటనలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తున్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బస్తర్ పాండుమ్ ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఈ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని అమిత్ షా పిలుపునిచ్చారు. లొంగిపోయేవారు సాధారణ జీవితం గడపవచ్చని హామీ ఇచ్చారు. లేకుంటే ఉద్యమంలో మిగిలిపోయిన అతి కొద్దిమందిని త్వరలోనే భద్రతాదళాలు పట్టుకుంటాయని హెచ్చరించారు. ఆయుధాలతో గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోవద్దని మావోయిస్టులకు హితవు పలికారు. మార్చి 2026 నాటికి నక్సల్ ముప్పును నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా పునరుద్ఘాటించారు.

**నక్సలైట్లు లొంగిపోతే రూ.కోటి!**

నక్సలైట్లు లొంగిపోవడానికి, మావోయిస్టు రహితంగా ప్రకటించుకోవడానికి సహాయపడే గ్రామాలకు రూ.1 కోటి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ఇప్పటికే ప్రకటించారని అమిత్ షా పేర్కొన్నారు. మోదీ పాలనలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి గ్రామానికి రూ. 1 కోటి లభిస్తుందని తాను ఆశిస్తున్నానన్నారు.



**'బస్తర్ పండుగను ఘనంగా నిర్వహిస్తాం'**

బస్తర్ పాండమ్ పండుగను అమిత్ షా అభినందించారు. వచ్చే ఏడాది జాతీయ స్థాయిలో దీనిని నిర్వహిస్తామని, ప్రారంభోత్సవానికి హాజరు కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అభ్యర్థిస్తానని షా అన్నారు.

**'బస్తర్ నేతను కాంగ్రెస్ హత్య చేయించింది'**

1966లో హత్యకు గురైన బస్తర్ రాష్ట్ర నేత ప్రవీర్ చంద్ర భంజ్ డియోకు షా నివాళులర్పించారు. "ప్రవీర్ చంద్ర భంజ్ డియో 'జల్, జంగల్, జమీన్' (నీరు, అడవి, భూమి), గిరిజనుల సంస్కృతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు. అప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆయన ప్రజాదరణను తట్టుకోలేకపోయారు. కుట్ర ద్వారా ఆయన్ని హత్య చేశారు" అని మంత్రి ఆరోపించారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రులు అరుణ్ సావో, విజయ్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు, దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో అమిత్ షా ప్రార్థనలు చేశారు.



## 8న అనంత జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

వైఎస్ జగన్ అనంతపురం జిల్లా పర్యటన ఖరారైంది. ఈ నెల 8వ తేదీన ఆయన పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్‌రెడ్డి శనివారం ప్రకటించారు. ఈ మేరకు పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆయన జిల్లాలో పర్యటించనున్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పరిటాల వర్గీయుల చేతిలో ఉగాది నాడు వైసీపీ కార్యకర్త లింగమయ్య దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన వైఎస్ జగన్ బాధిత కుటుంబంతో ఫోన్‌లో మాట్లాడారు. తమకు ప్రాణహాని ఉందని లింగమయ్య కుటుంబ సభ్యులు జగన్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వాళ్లకు ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని, అవసరమైతే న్యాయపరమైన సాయం అందిస్తామని భరో సా ఇచ్చారు. వైఎస్ జగన్ పర్యటన వేళ.. ఏర్పా ట్లను పర్యవేక్షించేందుకు వైసీపీ కీలక నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శంకర్ నారాయణ, మాజీ ఎంపీ తలారి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

-మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'
-ప్రధాని మోదీకి అందజేసిన అధ్యక్షుడు అనుర కుమార
-మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన ప్రధాని మోదీ

2

## డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు: శ్రీధర్ బాబు

-పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామిక వేత్తలు భారత్ వైపు చూస్తున్నారన్న మంత్రి
-పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి
-పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటామన్న మంత్రి





## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారిపై దాడి కేసు... ప్రధాన నిందితుడికి బెయిల్

ప్రజాభూమి

## జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది: వేంపల్లి సతీశ్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆస్తుల పంపకానికి సంబంధించి వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీశ్ రెడ్డి విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఆమెను సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. ఆ ఆస్తుల ఆస్తులు ఇవ్వలేదని షర్మిల అంటున్నారని సతీశ్ రెడ్డి విమర్శించారు. జగన్, షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని చెప్పారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని... ప్రజలను దానన్నుంచి డైవర్ట్ చేయడానికి షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల... జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

మొదటిపేజీ తరువాయి

'పీ-4 కార్యక్రమం ఒక చరిత్ర. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది జరగలేదు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి వాటిని తగ్గించాలి. అందరూ పేదరికంలోనే పుట్టాం అవకాశాలను అందుకోవడమే ముఖ్యం. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపురాదు, మంచిపని చేస్తేనే వస్తుంది. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు' అని చంద్రబాబు తెలిపారు.వేదాద్రి-కంచల ఎత్తిపోతల పునరుద్ధరణ పనులకు రూ.15 కోట్లు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. సుబాబుల్ పంటకు మద్దతుధర ఇచ్చే అంశం సమీక్షిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వే జోన్ సాధించామని గుర్తుచేశారు. పీ-4 ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

పిల్లలు లేకపోతే.. ఊళ్లే ఉండవు – సీఎం చంద్రబాబు

చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జనాభా పెంపు అవసరంపై కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతా లు జనాభా లేక క్షీణతకు లోనవుతాయని హెచ్చరించారు. "దంపతులు ఇద్దరికి మించి పిల్లలను కలిగి ఉండాలి. అప్పుడే గ్రామాలు, సమాజం సుస్థిరంగా కొనసాగగలుగుతాయి" అని స్పష్టం చేశారు.ప్రస్తుత జననాల రేటును బట్టి చూస్తే, 2035 నాటికి జనాభా గణనీయంగా తగ్గే అవకాశం ఉందని సీఎం తెలిపారు. ఆ సమయంలో గ్రామాల్లో చిన్నపిల్లలు లేరు, యువత తక్కువగా ఉంటుంది. అధిక సంఖ్యలో వృద్ధులు మాత్రమే మిగిలి ఉంటారని చెప్పారు. ఇది సమాజానికి తీవ్రమైన సమస్యగా మారే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు.జనాభా తగ్గుదల వల్ల గ్రామాల్లో సాంప్రదాయ జీవన విధానం దెబ్బతింటుందని, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగడం కష్టమవుతుందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. యువత లేకపోతే గ్రామాల అభివృద్ధి అడ్డంకులకు గురవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవన శక్తిని నిలబెట్టేందుకు కుటుంబాల విస్తరణ అవసరమని హితవు పలికారు.రాష్ట్ర అభివృద్ధి కొనసాగించాలంటే ప్రజలు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. పిల్లల సంఖ్యపై ఆలోచన చేయాల్సిన సమయం వచ్చిందని, సమాజపు సుస్థిరతకు ఇది ముఖ్యమని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

బంగారు కుటుంబానికి ఎంపికైన వారు మాట్లాడుతూ...

పగడాల నాగరత్నం:- నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాబు రెండవ క్లాసు చదవుతున్నాడు. నా భర్త పొలం పనులకు వెళ్తున్నారు. నేను మిషన్ నేర్చుకుంటున్నాను. సొంత ఇళ్లు, స్థలం కూడా లేదు. నేను కుట్టుమిషన్ నేర్చుకుంటున్నాను. నాకు కుట్టు మిషన్, నా భర్తకు ఇటో అందిస్తే ఉపాధి పొందుతాం.

భాగ్యమ్మ : నాకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. నేను ప్రస్తుతం వేరుగా ఉంటున్నా. నా భర్త ఏడాది క్రితం చనిపోయారు. నాకు పెన్షన్ అందించాలని కోరుతున్నా.

సీఎం : కలెక్టర్ గారు...భాగ్యమ్మకు వెంటనే పింఛను మంజూరు చేయండి.

రమాదేవి : నేను ఇంటర్మీడియట్ చదివా, నా భర్త ఆరవ తరగతి చదివారు. మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారు ప్రభుత్వ స్కూళ్లో చదువుకుంటున్నారు. నా భర్త కూలీ పనులకు వెళ్తే రోజూ రూ.300 వస్తోంది. మాకు ఉండటానికి సొంత ఇల్లు లేదు. ఇల్లు కట్టించి, గేదెలు అందిస్తే వాటిని చూసుకుంటాం.

కోండ్రు రమేష్ : మాకు సొంత ఇల్లు లేదు. నా భార్య, కుమారుడు చనిపోయారు. చిన్న కొడుకు ఏడవ తరగితి చదువుకుంటున్నాడు. నేను కూలీ పనులకు వెళ్తే రోజుకు రూ.350 వస్తుంది. 18 ఏళ్ల వయసు కొడుకును పోగొట్టున్నా, సాయం అందిస్తే చిన్నకొడుకునైనా చదివించుకుంటాను.

మార్గదర్శులు మాట్లాడుతూ....:

గోగినేని రవిచంద్ర : సీఎం చంద్రబాబు తీసుకొచ్చి పీ4 - జీరో పావర్టీ కార్యక్రమం స్ఫూర్తి నింపేలా ఉంది. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు దీని గురించి ఆసక్తిగా అడుగుతున్నారు. గతంలో ఏదైనా సాయం అందించడానికి లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయడానికి సమయం పట్టేది. లబ్ధిదారులకు నిజంగా చేరుతుందా లేదా అనే సంశయం కలిగేది. కానీ ఈ పీ4 అందరికీ అందుబాటులో ఉంది. పెద్దవరం గ్రామంలో మాకు ఇథనాల్ తయారీ యూనిట్ ఉంది. గతేడాది కొత్త యూనిట్ కూడా ప్రారంభించాం. 480 మంది ఉపాధి పొందుతున్నారు. బంగారు కుటుంబంలో ఎంపికైన పగడాల నాగరత్నం బిడ్డల చదవును మేం భరిస్తాం. ఆమె భర్తకు ఆటో ఇవ్వడంతో పాటు మా ప్యాక్టరీలో వ్యాపారం చేసుకుని ఎంట్రప్రెన్యూర్ అయ్యే అవకాశాన్ని కల్పిస్తాం. నాగరత్నం కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటాం. వారి కుటుంబ ఎదుగుదలకు మా సంస్థ నుంచి పూర్తి సహకారం అందిస్తాం. ఈ సందర్భంగా గోగినేని రవిచంద్రను సీఎం అభినందించారు. తోటకూరి శ్రీనివాస రావు, గ్రీన్ వే గ్రూప్ ఆఫ్ కంపెనీపరిటాలలో మేము బ్రిక్స్ ఫ్యాక్టరీ పెట్టాం. జన్మభూమి కార్యక్రమం రూపంలో పీ4 వచ్చింది. మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నాం.

ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురితో మాట్లాడి నాలుగైదు కటుంబాలు దత్తత తీసుకునేలా చేస్తాం. మాకు దాదాపు 500 కన్సల్టెన్సీలతో సంబంధాలు ఉన్నాయి. డిజిటల్ మార్కెట్‌లో ఈ పీ4 ప్రమోట్ చేస్తాం. ఒక 1000 కుటుంబాలు బంగారు కుటుంబంలో ఎంపికయ్యేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తాను. జయేష్ కుమార్ షా, ట్విల్స్ క్లాతింగ్ ఇండియా డైరెక్టర్మేం ఈ నేలపై పుట్టి పెరిగాం. మాకు ఈ జన్మభూమి చాలా ఇచ్చింది. వచ్చిన అవకాశాలతో వ్యాపారం చేసి పైకి ఎదిగాం. మాకు ఎంతో ఇచ్చిన ఈ సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యత ఉంది. ఈ పీ4 గురించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చెప్పినప్పుడు చాలా సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. నాకు ఏ బాధ్యత అప్పగించినా తప్పకుండా ముందుకు తీసుకెళ్తాను.

మధుసూధన్ రావు, కేసీపీ ఇండియా షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధి : ఈ పీ4 వినూత్న కార్యక్రమం. దేశంలోనే ఇది మొట్టమొదటి కార్యక్రమం. పేదరిక నిర్మూలన కోసం మీరు వేసిన అడుగులో మేం అడుగుల వేస్తాం. ముక్త్యాల గ్రామాన్ని మేం దత్తత తీసుకున్నాం. గ్రామంలో 800 మందికి హెల్త్ కార్డులు అందించాం. ముప్పాలలో వేల్పుల మణెమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. ఆ కుటుంబంలోని విద్యార్థులకు విద్యకు అవసరమైన సాయాన్ని అందిస్తాం. వల్లభనేని రామకృష్ణ, అంబా కోచ్ బిల్డర్స్ మీ స్ఫూర్తితో మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. విద్య, వైద్యానికి సంబంధి కుటుంబ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం.

## డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు: శ్రీధర్ బాబు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలు చేస్తుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం (జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన "ఇండియా-లాటిన్ అమెరికా, కరేబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకొని ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకువచ్చామన్నారు.తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆరు అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇందులో మూడు కొరియా కంపెనీలు ఉన్నట్లు వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారిపై దాడి కేసు... ప్రధాన నిందితుడికి బెయిల్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన పూజారి రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు కె. వీరరాఘవరెడ్డికి బెయిల్ మంజూరైంది. రాజేంద్రనగర్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 15 వేల రూపాయలతో రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. రెండు నెలల క్రితం రంగరాజన్‌పై దాడి కేసులో రామరాజ్యం వ్యవస్థాపకుడు వీరరాఘవ రెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. తమ సంస్థకు ఆర్థిక సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యులను చేర్పించాలని రంగరాజన్‌ను వీరరాఘవరెడ్డి డిమాండ్ చేశాడు. ఇందుకు రంగరాజన్ నిరాకరించడంతో దాడి చేశారు.చిలుకూరు బాలాజీ ఆలయ సమీపంలోని రంగరాజన్ నివాసానికి వెళ్లి రామరాజ్యంకు మద్దతు ఇవ్వాలని కోరగా, అందుకు ఆయన నిరాకరించడంతో దాడికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. సీఎస్ రంగరాజన్‌పై దాడి చేసిన కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డిని పోలీసులు విచారించారు. 2014-15లో రెండో తరగతి చదువుతున్న తన కుమార్తెను డిటెన్షన్ చేయడంతో అధికారులు, న్యాయ, ప్రభుత్వ వ్యవస్థలతో పోరాడానని, అయినా న్యాయం జరగలేదని వీరరాఘవ రెడ్డి విచారణలో తెలిపాడు. కొత్త వ్యవస్థను తయారు చేసి.. దానికి తానే అధినేతగా ఉండాలని భావించాడు. రామరాజ్యం ఆర్మీని ఏర్పాటుకు సహకరించాలని కోరగా రంగరాజన్ అంగీకరించలేదు. మరోసారి ఆయనను కలిసి తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించానని, ఆయన నుంచి వ్యతిరేకత ఎదురుకావడంతో దాడికి పాల్పడినట్లు పోలీసులకు వివరించాడు వీరరాఘవరెడ్డి.

## 'కొత్త ఎడ్యుకేషన్ పాలసీ'.. అధికారులకు కీలక ఆదేశాలిచ్చిన సీఎం రేవంత్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా, ఆచరణ యోగ్యంగా విధాన పత్రం ఉండాలని చెప్పారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఐసీసీసీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు.ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సూచించారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ మురళి.. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.1960 దశకం నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## అమెరికా టారిఫ్ లపై చంద్రబాబు ఏమన్నారంటే..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమెరికా అధ్యక్షుడు విధిస్తున్న సుంకాలు అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ టారిఫ్ ల గురించి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ట్రంప్ టారిఫ్ ల ప్రభావం ఏపీపై కూడా ఉందని, రాష్ట్రంలో ఆక్వా రంగం దెబ్బతినే స్థితికి వచ్చిందని అన్నారు. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకుంటామని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే, అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని చంద్రబాబు అన్నారు.

పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లను ఇస్తున్నామని చెప్పారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలను తీసుకొచ్చామని తెలిపారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే జాతి బాగుపడుతుందని చెప్పారు. ఏ వ్యక్తి కూడా పేదరికంలో ఉండటానికి వీల్లేదని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆర్థికంగా పైకి వచ్చిన వాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని సూచించారు. ఒకప్పుడు జన్మభూమి కార్యక్రమం చేపడితే అందరూ సహకరించారని... ఇప్పుడు పీ4తో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అమరావతి, పోలవరం పూర్తి చేస్తామని... సూపర్ 6 హామీలను అమలు చేస్తామని చెప్పారు.

దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు ఇస్తామని చెప్పారు. మొన్నటి వరకు రోడ్లు ఎలా ఉన్నాయో... ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలని అన్నారు. తాను ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తుంటే వైసీపీ వాళ్లు వాటిని పాడు చేయడమే కాక పంపులు, స్టార్టర్లు ఎత్తుకెళుతున్నారని మండిపడ్డారు. వీళ్ల ఆలోచన మారాలని చెప్పారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం



న్యూఢిల్లీ:భారత ప్రధాని నరేంద్ర మోదీకి మరో దేశ అత్యున్నత పురస్కారం లభించింది. శ్రీలంక అత్యున్నత పురస్కారమైన మిత్ర విభూషణ అవార్డును ఆ దేశ అధ్యక్షుడు దిసనాయకే ప్రధాని మోదీకి ప్రదానం చేశారు. శ్రీలంక అత్యున్నత పురస్కారం లభించటం 140కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. 2019 ఉగ్ర దాడి, కొవిడ్, ఆర్థిక సంక్షోభం సహా ప్రతి క్లిష్ట పరిస్థితిలో శ్రీలంకకు భారత్ అండగా నిలిచినట్లు ప్రధాని గుర్తుచేశారు.భారత్, శ్రీలంక మధ్య తొలిసారి ప్రతిష్టాత్మక రక్షణ సహకార ఒప్పందం జరిగింది. ఈ మేరకు అందుకు సంబంధించిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, రాజధాని కొలంబోలో అధ్యక్షుడు దిసనాయకేతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ భేటీలో రక్షణ సహా పలు కీలక రంగాలకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. ట్రింకోమలీని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జరిగిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. అలాగే శ్రీలంకకు బహుళ రంగాల గ్రాంటును సులభతరం చేసే మరో ఒప్పందం కూడా జరిగింది. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వద్ద తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు ప్రధాని మోదీ. తమిళ జాలర్లను వెంటనే విడుదల చేయాలని, వారి పడవలను విడిచిపెట్టాలని విజ్ఞప్తి చేశారు.అంతకుముందు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన బిమ్‌సెక్ట్ సదస్సు ముగిసిన అనంతరం శ్రీలంక చేరుకున్న ప్రధానికి ఘనస్వాగతం లభించింది. కొలంబో నడిబొడ్డున ఉన్న చారిత్రక ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద అధ్యక్షుడు దిసనాయకే ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. తర్వాత సైనిక గౌరవ వందనం స్వీకరించారు. లంక ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద ఓ విదేశీ అధినేతకు స్వాగతం లభించడం ఇదే ప్రథమమని విదేశాంగ శాఖ పేర్కొంది.మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం పలుమార్లు కోరింది. మోదీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలు చేసింది. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ కోరారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రం చూడాలని తెలిపారు.

కచ్చతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమని, 2010 తర్వాత శ్రీలంక- భారత్ మధ్య జాలర్ల అంశంపై చర్చలు జరపలేదని వివరించారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రధాని మోదీ దీనిపై అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



## నిజాలు నిగ్గు తేల్చాలి

### బాధిత కుటుంబానికి న్యాయం చేయండి

ప్రజాభూమి పలాస:

సి ఐ కీ టీడీపీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఫిర్యాదు ఇటీవల స్థానిక ఎమ్మెల్యే ఎదుట భోరున విలపించిన దివంగత సర్పంచ్ కుటుంబం పాత్రధారులు, సూత్రధారుల పాత్రపై దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి వజ్రపుకొత్తూరు మండలం, నువ్వలరేవు గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ బైనపల్లి రఘు మృతి అంశంలో ఆయన కుటుంబీకులను పలు అనుమానాలున్నాయని శ్రీకాకుళం పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ అన్నారు. ఈ అంశంపై ఈ కేసును పునర్విచారణ జరిపించాలని కోరుతూ కాశీబుగ్గ సిఐ కు టీడీపీ నాయకులతో కలసి శనివారం విజ్ఞప్తి చేశారు. ఇటీవల మృతుని కుటుంబీకులు ఎమ్మెల్యే శిరీషని కలుసుకుని తమ గోడును వెలిబుచ్చినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో రఘు మరణం వెనుక తమకు ఎన్నో అనుమానాలున్నాయని, మళ్లీ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు.



2024 ఏప్రిల్ 4న తమ గ్రామ సమస్యపై అప్పటి మంత్రి అప్పలరాజుతో చర్చించేందుకు ఆయన కార్యాలయానికి వెళ్లి మాట్లాడారని, ఈక్రమంలో ఇరువురి మధ్య అభిప్రాయబేధాలు వచ్చి అప్పటి మంత్రితో రఘు విబేదించారని డీఎస్పీకి వివరించారు. అనంతర పరిణామాల నేపథ్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో రఘు శవమై కనిపించాడని, కుటుంబీకులు పలు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని అప్పలరాజు పోలీసులను మధ్య పెట్టి కేసును నీరుగార్చేశారని ఆరోపించారు. రఘు మృతిపై గతంలో పలుమార్లు పోలీసులను సంప్రదించినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, ప్రస్తుత ఎమ్మెల్యే శిరీష ద్వారా తమకు న్యాయం జరుగుతుందని వచ్చారని, ఈ కేసును పునర్విచారణ చేపట్టాలని బాధిత కుటుంబీకులు కోరినట్టు చెప్పారు. రఘు మృతి హత్యా? హత్య అయ్యి ఉంటే ఇందులో పాత్రధారులు, సూత్రధారుల ఆట కట్టాల్సిన అవసరముందన్నారు. నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ఎదుట బహిర్గతం చేయాలని విఠల్ కోరారు. ఆయనతో పాటు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు కుత్తుం లక్ష్మణ్ కుమార్, పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, టిడిపి ప్రధాన కార్యదర్శి కర్ని రమణ మరియు క్లస్టర్ ఇంచార్జ్ కణితి సురేష్ తదితరులున్నారు

అక్టోబర్,



ఆదివారం ఏప్రిల్ 6, 2025
Sunday, April 6, 2025

ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

# ఈతకు వెళ్లి యువకుడు మృతి

## పరామర్శించిన టిడిపి నాయకులు చమ్మర్థి,

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీనివాసులు (16) వేసవికాలం అయినందున స్నేహితులతో కలిసి పక్క గ్రామంలో ఉండే బావి వద్దకు వెళ్లాడు ఈత ఆడేందుకు దిగడంతో ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి మృతి చెందాడు పక్కనే ఉన్న స్నేహితులు సమాచారం కుటుంబ సభ్యులు అందజేయడంతో అక్కడికి వెళ్లి నా స్థానికులు బయటకు తీసి స్థానిక వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందాలని డాక్టర్లు తెలపడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మునీరుగా విలపించారు ఒంటిమిట్ట స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ ఇటీవలే పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ రాశాడు అని పరీక్ష ఫలితాలు రాకముందే కుమారుడు మృత్యువాత పడడంతో తండ్రి తమ్మిశెట్టి గంగయ్య బోరున వినిపించాడులిలిలికుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి నాయకులు చమ్మర్ధి జగన్మోహన్ రావు అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు సమర్థి జగన్మోహన్ రాజు మృతుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు మృతితో ఆవేదన చదువుతున్న తల్లిదండ్రులను కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెబుతూ తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాభూమి, పులివెందుల



అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ నరసింహులు హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని,అసాంఘిక కార్యకలా పాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు.

# నామాల కాలువ దగ్గర అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు





ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం నడవలూరు గ్రామ సమీపాన ఉన్న అతి పవిత్రమైన నామాల కాలవ పవిత్రతను కాపాడేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఎన్నో సంవత్సరాల క్రితం శ్రీవారు స్నానం చేసిన పవిత్ర స్థలం నామాల కాలువ సమీపంలో కొద్ది రోజుల క్రితం శ్రీవారి పాదాలు వెలుగులోకి రావడం పురాతన స్వామి వారి విగ్రహానికి శ్రీవారి పాదాలు అమర్చడంతో ఆ రోజు నుంచి స్వామివారికి అనునిత్యం పూజలు చేస్తూ నామాల కాలువకు రహదారిని ఏర్పాటుచేసిన నడవలూరు గ్రామస్తులు . కొద్దిరోజుల క్రితం నామాల కాలువలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆ క్రమంలో నడవలూరు గ్రామస్తుల నామాల కాలువ అభివృద్ధితోపాటు, పవిత్ర ప్రదేశంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాలతో రామచంద్రపురం మండలం పోలీసులు శనివారం నామాల కాలవ ప్రదేశాలను తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి యువత అధిక సంఖ్యలో వస్తూ మద్యం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు తో పట్టుబడవలతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకపై ప్రతిరోజు నామాల కాలవ ప్రదేశంలో ప్రతిరోజు తనిఖీలు ఉంటాయని, ఇక్కడికి వచ్చే భక్తులు భక్తి భావనతో రావాలని, ఇతర ఇతర కార్యకలాపాలకు ఇక్కడికి వచ్చినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసర ప్రాంతాల గ్రామాల వారు కూడా అసాంఘిక కార్యకలాపాలు ను నిషేధించాలని సూచించారు.

# 11న బీసీల సమరభేరి-బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన బీసీల సమరభేరి నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇన్చార్జి శ్రీరాములు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీల కులగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర శాఖ అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీల సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పిలుపు ఇస్తున్నట్లు తెలిపారు. భారతదేశ సమస్య బీసీల సమస్యగా ఉందని, బీసీల కుల గణన సమస్యను పక్కదారి పట్టించే అగ్రకుల పార్టీలు పాలకులుగా ఉన్నంతవరకు బీసీలకు న్యాయం జరగదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బీసీల కుల గణన చేపట్టాలని, బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీల సమర భేరి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బీఎస్పీ జిల్లా కోశాధికారి హరికుమార్ మాట్లాడుతూ, బీసీలకు న్యాయం చేసే పార్టీ బీఎస్పీ మాత్రమేనన్నారు. బిసి కులాలన్ని బీఎస్పీలో చేరి రాజ్యాధికారం పొందాలని పిలుపునిచ్చారు. బిఎస్పీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఎంఇఓ పెన్నాయ్య మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జనాభా ప్రకారం రాజ్యాధికారంలో వాటా, ప్రభుత్వంలో యంత్రాంగంలో వాటా దక్కడం లేదన్నారు. పాలకులు బహుజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సీనియర్ నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ, బీసీలను రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ పార్టీ, జనసేన పార్టీలు కేవలం బీసీలను ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని, ఆయా పార్టీ లు బీసీలకు రాజ్యాధికారంలోకి తీసుకురారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు దాసరి ఈశ్వరయ్య, సుబ్బరాయప్ప, కొండప్ప, కొట్నూరు గంగప్ప, సుబ్బన్న, నరసింహప్ప, స్టూడియో గంగాధర్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురం లో జనసేన టీ డి పి మధ్య రాజకుంటున్న రాజకీయ వైరాలు..

## టీడిపిని త్రొక్కే ప్రయత్నం లో భాగంగా జనసేన ఎమ్మెల్సీ కొనిదెల నాగబాబు వ్యాఖ్యానాలు... పిఠాపురంలో త్వరగా టిడిపి జల సమాధి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం.



తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో టిడిపి నాయకుడు వర్మ తన స్థానాన్ని జనసేన పార్టీకి త్యాగం చేయగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పవన్ కళ్యాణ్ కు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. ఈ నేపథ్యంలో పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గన్ని రాష్ట్రంలోనే అన్ని సదుపాయాలు గల నియోజకవర్గ తీర్చిదిద్దుతానని ఎన్నికల హామీలు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రజలకు హామీ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం భాగస్వామ్య పార్టీలైన టిడిపి బిజెపి పార్టీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వవలసిన ఉండగా అవేమీ ఈ నియోజకవర్గంలో కనుచూపుమేరలో కనబడటం లేదని నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం శనివారం పిఠాపురం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు అధికార పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అయితే ఆయన ధోరణి కూటమి ప్రభుత్వానికి మార్చు తెచ్చే విధంగా ఉండడంతో టిడిపి బిజెపి వర్గాలలో అసంతృప్తి నెలకొంది. ఏమాత్రం నియోజకవర్గంలో టిడిపికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు జల సమాధి చేసేందుకు జనసేన పార్టీ అధినేతలు కార్యకర్తలు నాయకులు కృషి చేస్తున్నట్లు కొట్ట వచ్చినట్లుగా కనబడుతుంది. ఈ నేపథ్యంలో టిడిపి జనసేన పార్టీలు మధ్య తీవ్ర విభేదాలు ఏర్పడి జనసేన జెండాలతో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు అలాగే టీడీపీ జెండాలతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు , పెద్దపెద్ద నినాదాలతో ప్రజలకు హాస్యాస్పదంగా ప్రదర్శించిన తీరు భవిష్యత్తులో అసలు వర్మకి గాని టిడిపి పార్టీకి గాని ఏ విధమైన ఛాన్స్ లేకుండా చేద్దామనే ఉద్దేశంతో చేస్తున్నట్లుగా చూపర్లకు కనిపించింది. వీరి మధ్య ఏర్పడిన విభాగం ప్రజలతో పాటు పోలీసులకు ఒక సవాల్ గా మారింది.

పిఠాపురం నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా ఉన్న పరిస్థితుల్లో ఒక సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నారనే నెపంతో ఆ సీటుని జనసేన పార్టీకి ఓటమి నాయకులు ఆస్వాదించడం జరిగింది. ఈ పరిస్థితులలో జనసేన పార్టీ నాయకులు గాని పవన్ కళ్యాణ్ గాని నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు గానీ ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా అసలు ప్రాథమికంగానే ఆహ్వానం కూడా పలకకుండా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ విషయాన్ని ప్రజలు వైయస్సార్ పార్టీ కూటమి నాయకులు వర్మ కు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడం పై హేళన చేయడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వానికి చిచ్చు పిఠాపురం నియోజకవర్గం నుండి ప్రారంభం అవుతుందని పరిశీలికులు భావిస్తున్నారు. అంతేకాక తెలుగుదేశం పార్టీ కూడా వర్మను ఏదో విధంగా పొమ్మనకుండానే పొగ పెట్టే తీరుగా వ్యవహరించడంతో పిఠాపురం నియోజకవర్గంలో రాబోయే కాలంలో వైసీపీ పార్టీ వర్మకు ఆసరా తీసుకొని ఆ పార్టీ బలోపేతం చెంది రాబోయే ఏ ఎన్నికల్లోనైనా బలం పుంజుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు భావిస్తున్నారు. ఈ పరిస్థితి ఏర్పడక ముందే కూటమి నాయకులు జరుగుతున్న పరిస్థితిని గమనించి అంతర్గత భేదాలను చక్కదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పార్టీ ఏర్పాటు జరిగిన నుండి వర్మ పిఠాపురం నియోజకవర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని ప్రజలకు అండగా నిలవడం వారి అవసరాలతో భాగస్వామి కావడం జరుగుతూ వస్తుంది. ఇప్పటికైనా అది నాయకత్వం పిఠాపురం నియోజకవర్గంలో ఏర్పడుతున్న వర్గం విభాగాలను అతి త్వరగా పరిష్కరించి ప్రజల మన్ననను పొందాలని ఆశిస్తున్నారు. కుల మత వర్గ విభేదాలతో పాటు పార్టీలకు అతీతంగా కూటమి ప్రభుత్వ నాయకులు వ్యావహరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో సీటును త్యాగం చేసిన వర్మకి ఎంతో ప్రాధాన్యత ఇవ్వవలసి ఉండగా చెప్పుడు కొట్టు మాటలు విని జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ వివరిస్తున్న తీరు ఈ నియోజకవర్గంలోనే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గం పాటు ఉన్న ప్రజలు జనసేన పార్టీని విమర్శలకు గురిచేస్తున్నారు. సీటు త్యాగం చేసిన వర్మను గుర్తించుకోవలసిన పవన్ కళ్యాణ్ ఆయనని ప్రక్కన పెట్టి తనదైన శైలి లో అనగా సినిమా లో వ్యవహరిస్తున్నట్లు తన తీరును కొనసాగించడం ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు సహించలేకపోతున్నారు. ఇప్పటికైనా కూటమి పెద్దలు తమ తీరుని మార్చుకోవాల్సిందిగా పిఠాపురం నియోజకవర్గ ప్రజలు పత్రికాముఖంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.

## మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా వై సి పి ఇంచార్జి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ ఆరోపణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



స్థానిక వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలోమాజీ మంత్రి అండ్ తూర్పుగోదావరి జిల్లా వై.సి.పి అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయాల వల్ల ఈ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆరోపించారు .రాష్ట్ర ప్రయోజనాలు కాపాడండి. 2014 లో రాష్ట్ర విభజనకు కారణం చంద్రబాబే రాష్ట్ర అవసరాల గురించి కనీసం ఆలోచించకుండా విభజనకు కారణమయ్యారు. కేంద్రం చేపట్టాల్సిన పోలవరం నిర్మాణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వ చేపడుతుందని చంద్రబాబు ప్రకటించారు. దీనికోసం రాష్ట్రానికి స్పెషల్ కేటగిరి స్టేటస్ ను చంద్రబాబు వదిలేసారు.స్పెల్ వే నిర్మాణంలో చంద్రబాబు చొరవ తీసుకోలేదు.చంద్రబాబు జరిగిన తప్పులకు గోదావరిలో భారీ వరదలు వచ్చినప్పుడు డయాఫ్రం వాల్ లో స్కవర్లు ఏర్పడ్డాయి.పోలవరంలో తాను చేసిన తప్పులను ప్రతిపక్షం మీద నెడుతున్నాడు. పోలవరం ప్రాజెక్టు విషయంలో తానేదో చేశానని ప్రజల దగ్గర గొప్పలు చెప్పుకునే చంద్రబాబు గురించి వాస్తవాలు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.డయాఫ్రం వాల్ నిర్మాణానికి కేంద్రం అనుమతిస్తే, ఇప్పుడు పోలవరం ఎత్తు తగ్గించే ప్రయత్నాలు మొదలుపెట్టారు.పోలవరం నిధులు మళ్ళించారంటూ వైఎస్ఆర్సిపి పై ఆరోపణలు ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ఈ నిర్ణయం వల్ల 196 టీఎంసీలు నుండి 115 టిఎంసిలకు పోలవరం కెపాసిటీ పడిపోతుంది.దీన్ని డైవర్ట్ చేయటానికి నదులు అనుసంధానాన్ని తెరపైకి తీసుకొస్తున్నారు తన అనునూయులతో కేసులు వేయించి పోలవరం నిర్మాణాన్ని అడ్డుకున్న ఘనత చంద్రబాబుదే.రాష్ట్ర ప్రజలకు ఇంతకన్నా పెద్ద ద్రోహం ఇంకోటి ఉండదు.రాష్ట్ర ప్రయోజనాలు నాశనం అవుతుంటే చంద్రబాబు ఒక సాక్షిగా మిగిలిపోతారు. ఎంతకాలం ప్రజలను ఏమార్చగలరు.

పోలవరం విషయంలో మీరేం చేశారో సాక్షాత్తు దేశ ప్రధాని చెప్పారు పోలవరాన్ని ఏటీఎంలా వాడుకున్న ఘనత చంద్రబాబుదేనని ప్రధాని మోడీ అన్నారుపోలవరం 78శాతం ఎలా పూర్తయిందో చెప్పాలి.పోలవరం ప్రాజెక్టు 53 శాతం మాత్రమే అయిందని జల శక్తి సంఘం చెప్పింది.పోలవరాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టిన ఘనత చంద్రబాబుదే. నిజం మాట్లాడని చంద్రబాబు వ్యక్తిత్వం ప్రతిరోజు పోలవరంపై విషం చిమ్ముతూనే ఉంది.స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన రాజకీయ నాయకుడు

చంద్రబాబు ప్రతి అంశంలో మోసమే ప్రదర్శిస్తున్నారు.పి 4లో కూడా చంద్రబాబు అబద్ధాల లెక్కలే చూపుతున్నారు.వక్ఫ్ బిల్లుకు టిడిపి మద్దతు నచ్చింది. ఈ బిల్లుకు సంబంధించి రాజ్యసభలో వైవి సుబ్బారెడ్డి ప్రసంగం చేశారు.వైఎస్ఆర్సిపి దీనిని వ్యతిరేకించింది.

ఆడపిల్లల విషయంలో తెగ ఊగిపోయిన పవన్ కళ్యాణ్కు రాష్ట్రంలో ఆడపిల్లలపై జరుగుతున్న ఘోరాలు కనిపించడం లేదా మిమ్మల్ని నమ్మి ఓటు వేసిన రాష్ట్ర ప్రజలను మోసం చేయొద్దు. ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయండి ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడం సరికాదు. సీఎంగా వైఎస్ జగన్ ఉన్నప్పుడు ఏడాదికి 59 వేల కోట్లు చేస్తే మొదటి 10 నెలల్లోనే చంద్రబాబు లక్షా53 వేలకోట్లు అప్పు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కా రాజబాబు, రూరల్ యస్.సి సెల్ అధ్యక్షులు చీకురుమిల్లి చిన్న,మహిళ అధ్యక్షురాలు అంగాడ సత్య ప్రియ,జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు సాలి వేణు,పాల్గొన్నారు

# నిజాయితీ నిలువుటద్దం బత్తిన సుబ్బారావు: ఆయన ఆశయ సాధనలో ముందడుగు వేద్దాం

## వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్ నివాళి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా ప్రతినిధిగా, మంత్రిగా నీతి నిజాయితీతో పనిచేసిన గొప్ప నాయకుడు బత్తిన సుబ్బారావు అని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. బత్తిన సుబ్బారావు వర్ధంతి సందర్భంగా స్థానిక క్వారీ ఏరియాలోని బత్తిన సుబ్బారావు విగ్రహానికి శనివారం ఉదయం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు, నక్కా శ్రీనగేష్, తిరగాటి దుర్గ తదితరులు కూడా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో భరత్ రామ్ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసిన బత్తిన సుబ్బారావు అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయ సాధనలో ముందడుగు వేద్దామని పిలుపు నిచ్చారు. అస్తవ్యస్తంగా ఉండే క్వారీ ప్రాంతంలో రోడ్డును విస్తరించి పార్లమెంట్ తరహా నిర్మాణంలో డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టామని భరత్ గుర్తుచేశారు. రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా రాయిని రప్పించి ఈ నిర్మాణం చేశామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఇక్కడ శుభ్రం చేసి, నిర్వహణ చేపడితే బాగుటుందన్నారు. చంద్రబాబు హామీలు ఏమయ్యాయి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రతినెలా ఏదో ఒక కార్యక్రమం ద్వారా ప్రజల చేతిలో డబ్బులు పెట్టేవారని భరత్ గుర్తుచేశారు. మరి ఇప్పటి ప్రభుత్వం ఆలా చేస్తోందా అని ఆయన ప్రశ్నించారు. జగన్ ఇచ్చిన పథకాలన్నీ ఇవ్వడంతో పాటు అదనంగా ఇంకా పథకాలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు ఏ ఒక్క పథకం అమలు చేయడం లేదని భరత్ అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చేయడానికి వైస్సార్ సిపి ప్రజాపక్షం వహించి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు

# వేసవి జల్లుకు పొంగిపొర్లుతున్న కాకినాడమురుగు కాలువలు.

## పూడికలు తీయించని వైనం .. మేజర్ డ్రెయిన్స్ పొడవునా పేరుకు పోయిన వ్యర్థాలు ప్రముఖ సామాజిక వ్యక్త దూసర్లపూడి రమణ రాజు ఆరోపణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

వేసవి పూడికలు తీయక పోవడం వలన తీసిన పూడికలు తరలించక పోవడం వలన ప్రధాన కాలువల్లో వ్యర్థాలు తొలగించక పోవడం వలన అవుట్ లెట్ మార్గాలు క్లియర్ చేయక పోవడం వలన శనివారం కురిసిన చిన్న పాటి వర్షానికి వీధులు రహదారులు అన్నింటా మురుగుకాలువల నీరు రోడ్ల మీదకు వచ్చింది. రద్దు చేసిన చెత్త చార్జీల భారం ప్రభుత్వం వహించకుండా కార్పొరేషన్ పై వదిలివేయడం వలన పారిశుద్ధ్య వాహనాలు కార్మికులు నిర్వహణ తగ్గిపోవడం వలన స్మార్ట్ సిటీ లో మురికి వాడలు ఎక్కువ అవుతున్నాయి. ఇకనైనా స్పెషల్ ఆఫీసర్ సమీక్షలు చేపట్టి గ్రీవెన్స్ హమీ మేరకు అఖిలపక్షం నిర్వహించి ప్రజారోగ్య పరిపాలన చక్కదిద్దాల ని ప్రజలు ప్రజా సంఘా లు కోరుతున్నాయి. ఆర్ అండ్ బి ప్రధాన రహదారుల కల్వర్టులు రైల్వే క్రాసింగ్ అవుట్ లెట్స్ రేచర్లపేట రైల్వే మేజర్ డ్రైన్ చీడీలపోర కాలువ ఉప్పుటేరు కెనాల్ సూపర్ బజార్ మెజిస్టిక్ వీధి కవర్ డ్రైన్ జి జి హెచ్ కెనాల్ డ్రైన్ నరసింహం రోడ్ మేజర్ డ్రైన్ రామకృష్ణారావు పేట ప్రధాన రహదారి కాలువ సంజయ్ నగర్ దుమ్ముల పేట రాజీవ్ కల్ప మేజర్ మురుగు కాలువల మార్గాలు కొత్తపేట మార్కెట్ ఓవర్ బ్రిడ్జి క్రాస్ డ్రైన్ పెద్ద మార్కెట్ వార్ఫ్ రోడ్ కెనాల్ కాలువ మార్గాలు క్లియర్ చేయాల్సిన అత్యవసరం వుందని పౌర సంక్షేమ సంఘం తెలియజేసింది. సమ్మర్ యాక్షన్ ప్లాన్ గా నూరు శాతం మురుగు కాల్వల పూడికలు తీయించి తరలించే ప్రక్షాళన చేయకుంటే మహా మురికి నగరంగా స్మార్ట్ సిటీ తయారయ్యే ప్రమాదం పొంచి వుందని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ 118 వ జయంతిని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బుట్టాయిగూడెం అరుంధతి కాలనీ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కాలనీవాసులు, ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్ నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసే, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ బాబు ఆశయాలని స్ఫూర్తిగా తీసుకుంటామని అన్నారు. జోహార్ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని నినాదాలు ఇచ్చారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని, రిజర్వేషన్ పగడ్బందీగా అమలు చేయాలని, బ్యాక్ లాగ్ పోస్టులు రిలీజ్ చేయాలని, దళితుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వాలని అన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చిడిపి గంగాధరరావు, బొబ్బర ఎలీషా, కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ.ఫ్రాన్సిస్, ఉండ్రాజవరం పెంటయ్య, మర్రి వెంకట దుర్గాప్రసాద్, మర్రి రమేష్, జాలపర్తి నాగు, నక్కా శివాజీ, దొండపాటి బాలు, దిర్శిపాము సుదర్శన్,మర్రి శ్రీను, ఏలేటి ఏడుకొండలు, తాడిగడప కిషోర్, చిడిపి కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ ఐటిడిఏ పి ఓ కె.రాములు నాయక్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కోట రామచంద్రపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె. రాములునాయక్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఐటీడీఏ లో శనివారం ఘనంగా నిర్వహించారు.. తొలుత బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పిఓ కె. రాములు నాయక్ మాట్లాడుతూ జగజీవన్ రామ్ దళితుల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల అభ్యుదయ నాయకుడు అని కొనియాడారు.. నాలుగు దశాబ్దాల పాటు పార్లమెంటేరి యన్ గా వివిధ శాఖల కేంద్ర మంత్రిగా కొనసాగి, అనేక సంస్కరణలు చేసి దళితుల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహా నాయకుడు అన్నారు. పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ శిరమయ్య,, ఐటిడిఏ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఏపీ ఆర్ పాఠశాల, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఏ ఎస్ డి ఎస్ సంస్థ డైరెక్టర్, బాలల హక్కుల మాజీ రాష్ట్ర కమిషన్ సభ్యులు వి గాంధీబాబు, రెండోవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరామగిరి గ్రామం వద్ద వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి మూల విరాట్ మూర్తులకు శనివారం పట్టు వస్త్రాలను సమర్పించారు. అలాగే శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవానికి తలంబ్రాలు బియ్యం ను కూడా అందజేశారు. ప్రతి ఏటా శ్రీ రామగిరి లో జరిగే శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి వసంత పక్ష తిరు కళ్యాణ మహోత్సవానికి ఉండవల్లి గాంధీబాబు దంపతులు ఆనవాయితీగా ఈ ఆలయంలో స్వామివారి వేడుకలు సందర్భంగా పట్టు వస్త్రాలు అందజేసి, స్వామివారి సేవలో తరించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామస్తులు గ్రామ పెద్దలు ఆలయ అర్చకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా తక్షశిల పాఠశాల లో 15వ వార్షికోత్సవం

ప్రజా భూమి గండేపల్లి .



మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో సింగరంపాలెం వెళ్లే రహదారిలో తక్షశిల ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం రాత్రి 15వ వార్షికోత్సవం కరస్పాండెంట్ తొండాపు రఘురాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చిన్నారులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సాంస్కృతి కార్యక్రమాలతో పాటు ఆటపాటలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రైవేట్ పాఠశాల అధ్యక్షులు డి శ్రీనివాస్, ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డి సత్యనారాయణ, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ డి బీజు జోషన్ లు పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో ఉంటే మంచి ఆరోగ్యంతో పాటు వారికి చదువుతోపాటు పరిజ్ఞానం ఆలోచన విధానం సక్రంగా ఉంటుందన్నారు.

## బి సి సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11 వ తేదీన జిల్లాల కలెక్టర్ కార్యాయాలవద్ద బిసిల కు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిరసన ప్రదర్శన చేపట్టడం జరుగుతుందని బి ఎస్ పి నియోజక వర్గం ఇన్ చార్జి పొలమూరి మోహన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఉప్పలగుప్తం మంధలకార్యాలయంవద్ద శనివారం జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బిసి సమర బేరి పోస్టర్ అ విష్కరించారు. సమరబేరి కార్యక్రమానికి బిసి లు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపు నివ్వారు. ఈ కార్యక్రమంలో చప్పిడి దుర్గారావు శీలం భాస్కర రావు గుత్తల స్సుర్యనారాయణ రాయుడు రమేష్ నామాడి నాగేశ్వర రావు మామిడిశెట్టి బాల పెయ్యల తిరుమలరావు తాళ్ల బాబ్జి పందిరి శ్రీనివాస్ పెయ్యల ప్రతాప్ కుమార్ జనిపెళ్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సెంటర్లో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద బిసి సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ%దీూా% అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్,పొలమూరి మోహన్ బాబు %దీజ% లకు 52% రిజర్వేషన్లు కల్పించాలి,

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు 11/4/2025 నిరసన కార్యక్రమాలు భాగంగా ఉప్పలగుప్తం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పోస్టర్ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి బీసీ కులాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికిమండల నాయకులు చప్పిడి దుర్గారావు,శీ లం భాస్కరరావు గుత్తుల సూర్య రాయుడు రమేష్ నామాడి నాగేశ్వరరావు మామిడి శెట్టి బాల శ్రీను పెయ్యల తిరుమలరావు %దీూా% ఉప్పలగుప్తం మండల ప్రెసిడెంట్ పెయ్యల ప్రతాప్ కుమార్, మండల మండల నాయకులు తాళ్ల బాబ్జి జనిపెల్లరవీందర్ పందిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి.

### జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళు లర్పించిన తెదేపా ఎస్సీ విభాగం నాయకులు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు



ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, కులరహిత సమాజం కోసం ఎనలేని కృషిచేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా ఎస్సీ విభాగం నాయకులు, కార్యాలయం సిబ్బంది బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన పాలన దక్షతతో దేశానికి ఎనలేని సేవలు అందించిన బాబూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, ఆహార శాఖ మంత్రిగా ఆహార సమస్యల పరిష్కారం కోసం హరిత విప్లవానికి నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఎస్సీ సంఘాల నాయకులు మెండం సంతోష్, ఎన్ఏడి పాల్, కె.ప్రేమ్, ఎన్. కార్తీక్, పి.రమణ. తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ : కలెక్టర్ కె వెట్రి సెల్వి

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు



సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన డా. బాబు జగజ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శనీయులని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. డా. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తో కలిసి స్థానిక ఓవర్ బ్రిడ్జ్ వద్ద డా. బాబు జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటుపడ్డారని, సమాజంలో అంటరానితనం, ,సామజిక అసమానతలు రూపుమాపేందుకు సంక్షేమానికి కృషిచేశారన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనం రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేసారని, వారు చూపిన బాటలో నేటి యువత నడిచి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాశ్, మైనారిటీల సంక్షేమ శాఖాధికారి ఎన్ .ఎస్. అలుపెరగని కృషి చేశారన్నారు. అటువంటి నాయకులను స్మరించుకుని వారి జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకు రవలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ పేదల కృపావరం, షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు పొలిమేర హరికృష్ణ, మెండెం సంతోష్ కుమార్, దాసరి ఆంజనేయులు, మేతర అజయ్ బాబు, కలపాల రవి, నేతల రమేష్ బాబు, ధనియాల శంకర్, పాల్గొన్నారు.

## దర్భగూడెంలో బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

### దళితుల అభివృద్ధికి బాబు చేసిన కృషి మరువలేనిది : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



కుల రహిత సమాజం కోసం బాబు దర్భగూడెంలో బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు లలో పోలవరం శాసనసభ్యులు బాలరాజు పాల్గొన్నారు.దళితుల అభివృద్ధికి బాబు చేసిన కృషి మరువలేనిది అని ఆయన అన్నారు.కుల రహిత సమాజం కోసం బాబు జగజ్జీవన్ రామ్ కృషి చేశారని ఆయన అన్నారు. అరుంధతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జయంతి, విగ్రహానికి నివాళులు, కేక్ కటింగ నిర్వహింప చేశారు.పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , టిడిపి గ్రామ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు, కొర్స దుర్గారావు సంఘం పెద్దలు దోసూరి సన్యాసి జాలా పెద్దిరాజు, తగరం నాగు, యూత్ అధ్యక్షులు కలపాల రాము, ఆదూరి రాంబాబు, వంశీ, అప్పలరాజు గూడెం యూత్ సభ్యులు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బాబు జీవితం, సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ కుల రహిత సమాజం కోసం పోరాటం చేశారని, అన్ని వర్గాల సమానత్వాన్ని చాటిచెప్పిన మహానీయుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. జగజ్జీవన్ రామ్ స్ఫూర్తితో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లేలా ప్రతి యువకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



విద్యతోనే ఏ సమస్యనైనా అధిగమించగలమని దృఢ సంకల్పంతో భారతదేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాలులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విసి ప్రసన్న శ్రీ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించిన జగ్జీవన్ రామ్ భారతీయ స్వాతంత్ర్య కార్యకర్తగా, స్వాతంత్ర అనంతరం సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. విద్యతోనే ఆయన ఉన్నత పదవులను అధిరోహించి వాటికి వన్నె తీసుకువచ్చారని తెలిపారు. 30 సంవత్సరాలు వివిధ రంగాలలో మంత్రిగా కొనసాగిన ఆయన కాలంలో ఆధునిక దేవాలయాలుగా పిలవబడే నాగార్జునసాగర్ వంటి డ్యామ్ నిర్మాణాలు జరిగాయని గుర్తు చేశారు. బాబూజీగా ప్రసిద్ధి కెక్కిన బాబు జగజ్జివన్ రామ్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్నత విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు మహనీయుల జీవిత చరిత్రలను విద్యార్థులకు బోధిస్తుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం.

### మాజీ ఎంపీ భరత్ రామ్ఘనంగా నివాళి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సుదీర్ఘ కాలం పార్లమెంట్ సభ్యునిగా, వివిధ మంత్రిత్వ శాఖలు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా డా బాబూ జగజీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. బాబూ జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక చర్చిపేట సెంటర్ లోని జగజీవన్ రామ్ విగ్రహానికి శనివారం ఉదయం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, నక్కా శ్రీనగేష్, కాటం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా భరత్ మాట్లాడుతూ దొండపాటి క్రిష్టాఫర్ ఆధ్వర్యంలో ఇక్కడ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. బాబూ జగజీవన్ రామ్ ఆశయ సాధనకు మనమంతా కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. మన పిల్లలను గొప్ప గొప్ప చదువులు చదివించడం ద్వారా జగజీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలు నెరవేరతాయని భరత్ అన్నారు. ముఖ్యంగా సమ సమాజ స్థాపన జరగాలంటే చదువు అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. పిల్లలకు గొప్ప ఏదైనా ఇస్తున్నామంటే అది చదువొక్కటే అని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తరచూ చెబుతూ ఉంటారని భరత్ పేర్కొన్నారు. అందుకే విద్యార్థుల చదువు కోసం ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి బాటలు వేసే జగన్ లాంటి వ్యక్తులను ఆదరించాలన్నారు. జగన్ హయాంలో విద్యార్థులకు ఎన్నో పథకాలు అమలుచేశారని, ఇప్పుడు ఆ పరిస్థితులు కన్పించడం లేదని భరత్ అన్నారు.

## ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపిన బొంతల కృష్ణ

ప్రజాభూమి,మార్కాపురం



మార్కాపురం హిందూ బంధువులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ శనివారం న ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతు శ్రీ రాములవారు వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో జన్మించారని తెలిపారు.ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలుపండుగగా.జరుపుకుంటారన్నారు.శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈ రోజునే జరిగిందని,సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగిందని తెలిపారు.బ్రహ్మదేవుడు వాల్మీకి మహర్షికి ఇచ్చిన వరం రామాయనం ,రామాయణం అంటే రాముని ప్రయాణం అని రాముని మార్గమంతా, ప్రయాణ మంతా ధర్మాన్ని అనుసరించి.ధర్మహితం, ప్రజాహితం,జాతి హితం, ధర్మనిష్టని,కార్యదీక్షని,తన జీవితమంతా ఆచరించి చూపిన ధర్మ మూర్తి,వేదమూర్తి అందుకే రామరాజ్యం అన్నారని బొంతల కృష్ణ అన్నారు.చైత్ర శుద్ధ నవమి న భద్రాచలంలో జరిగే సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవోపేతంగా జరుపుతారని, భద్రాచలం అయోధ్యను తలపించే విధంగా ఉంటుందని అన్నారు

ప్రజాభూమి
కాకినాడ

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ మన భారతదేశానికి ఉప ప్రధానమంత్రిగా పనిచేయడం దేశానికే ఎంతో గర్వకారణం అని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. శనివారం ఏలేశ్వరం మండలం జె. అన్నవరం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు ఆశాజ్యోతి గా ఆయన వెలుగు ఉందన్నారు ముఖ్యంగా దేశంలో ఉన్న కొన్ని సామాజిక వర్గాలకు వారి సంక్షేమానికి ఎంతో కృషిచేసి వారిని కూడా అగ్రకులాలతో సమానంగా పోరాడిన మహెూన్నత వ్యక్తిని బాబు జగ్జీవన్ రామ్ ని కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం కి విచ్చేసిన ఎంపీపీ గొల్లపల్లి నరసింహం మూర్తి . బోదిరెడ్డి గోపీ జ్యోతుల పెదబాబు మందపాటి అలర్కరాజు బసా ప్రసాద్ మూది నారాయణ స్వామి హారు సర్పంచ్ బాజీంకకల్యాణీ కన్నారావ్ ఎంపీటీసీ కాలరి గిరీషా ఉప సర్పంచ్ కాలరి శ్రీను మరియు గ్రామపెద్దలు. ఎన్ డి ఏ కూ ట మి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గండేపల్లి లో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు





ప్రజాభూమి గండేపల్లి.

మండల కేంద్రమైన గండేపల్లి లో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ, మండల వైసీపీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ లు పాల్గొని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ ను యువకులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో అందరూ నడవాలని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు కేంద్రంలో అత్యధికంగా మంత్రి పదవులు చేశారని ఉప ప్రధానమంత్రిగా కూడా దేశానికి సేవలందించారని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుత్తల లలిత, ఎలమాటి కాశి, బొల్లంరెడ్డి రామకృష్ణ, అరుంధతి సంఘ పెద్దలు యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు



ప్రజా భూమి గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి లో డాక్టర్ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఓపెన్ వాలీబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన టీములకు మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, ఎస్సై శివ నాగబాబులు బహుమతులను అందించారు. ఈ పోటీలలో మొత్తం 20 టీములు పాల్గొన్నారు అయితే మొదటి స్థానం సాధించిన రాజమండ్రి టీంకు 25000 నగదు ద్వితీయ స్థానం మురారి టీంకు 15000 నగదు, తృతీయ స్థానం రాజానగరం టీంకు పదివేలు నగదు ను అందించారు. అదేవిధంగా చిన్న పిల్లలకు కబాడీ పోటీలు ఏర్పాటు చేసి విన్నర్స్ టీం దుబ్బాకుల మున్ని మనోహర్, రన్నర్స్ గా అఖిల్ టీంలు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో సుంక విల్లి రమేష్, పాస్టర్ సామ్యూల్ సుదర్శన్ మరియు అరుంధతి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నీలాద్రి రావు పేటలో ఎలక్ట్రికల్ పోల్ ఏర్పాటు

ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట తోట లో గత ఎన్నో సంవత్సరాలు గా తోటలో ఎలక్ట్రికల్ పోల్ లేక ఆ ఏరియా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ ములంపాక సురేష్ గ్రామ టిడిపి నాయకులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే దీనిపై స్పందించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఫోన్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలనిఅన్నారు. గ్రామంలో ఎలక్ట్రికల్ కు సంబంధించిన ఏ సమస్య విద్యుత్ కోతలు ఉండకూడదని ఎలక్ట్రికల్ డిఈ కి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చెప్పడంతో వెంటనే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు రంగంలో దిగారు. ఏఈ ఎస్ కిరణ్ కిషోర్, ఎల్ఐ రాంబాబు,విద్యుత్ సిబ్బంది శనివార%శీ% ఎలక్ట్రికల్ పోల్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కందుల జెమిని, చిట్యాల బాబ్జి,తదితరులు పాల్గొన్నారు. స్తంభం ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ సిబ్బందికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.



## పల్లె పండుగ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఆర్ అండ్ బీ రోడ్డు వద్ద ఉన్న ఎస్సీ కాలనీ నుంచి శివాలయం వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ఇతర పనులను శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ఇతర ప్రజాప్రతినితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇర్రిపాక గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో కంబాల సూర్యనారాయణ నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డు ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్షణ్మోహన్ లబ్ధిదారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతరం గ్రామంలో ఉన్న శివకేసవుల దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దేవాలయ విశిష్టతను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వివరించారు. అనంతరం శివ కేశవుల చిత్రపటాన్ని బహుకరించి తీర పసాదాలు అందించారు. కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఎస్వీఎస్ అప్పల రాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, ఏలేరు, పుష్కర, సూరంపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, బస్వ వీరబాబు, ఉంగరాల రాము, కందుల చిట్టిబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జగ్గంపేట తహసిల్దార్ జేవిఆర్ రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఈఈ జీ. మల్లికార్జున, డీఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులంతా ఐక్యంగా ఉండాలని కోరుతూ ఈనెల 19న రన్ ఫర్ జీసస్ కార్యక్రమం....

### యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం సత్యానందం.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు శనివారం స్థానిక పెద్దవీధి ఇమ్మానుయేల్ చర్చిలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏలేశ్వరం మండలంలోని క్రైస్తవులు పెట్టిన దానికి దైవజనులందరూ ఐక్యంగా ఉండాలని,దేవుని ప్రేమను ప్రకటించడంలో నిమగ్నం ఆవ్వాలన్నారు. అదేవిధంగా ఈనెల 19వ తేదీ శనివారం ఉదయం7 గంటల నుండి 10 గంటల వరకు క్రైస్తవులను బలపరచుటకు క్రీస్తు ప్రేమను ప్రకటించుటకు రన్ ఫర్ జీసస్ అనే ర్యాలీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అదే రోజు 19 తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు కాంతాట అనే క్రైస్తవ నాటిక ప్రదర్శించబడుతుందని, ఇది ప్రపంచంలోనే అద్భుతమైన క్రైస్తవ నాటిక అని, దీనిలో క్రైస్తవ మరణము,పునరుద్ధరణ,తిరిగి లేచుట ప్రదర్శన చూపిస్తూ క్రైస్తవ లోకానికి క్రీస్తు ప్రేమను మరొకసారి ప్రజలందరికీ తెలియపరిచేలా ఉంటుందని తెలిపారు. ఈ కంతాట క్రైస్తవ నాటికను గ్లోబల్ క్రిస్టియన్ ఎంపోర్మెంట్ డైరెక్టర్ జాయ్ బృందం వారు ఏలేశ్వరం మండలం యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వారి సహకారంతో దైవజనులు,క్రైస్తవ నాయకులు, సహకారంతో ఈ కార్యక్రమం వేయడం జరుగుతుందన్నారు .మండలంలోని క్రైస్తవ సమాజము, క్రైస్తవ మహాజనులు,క్రైస్తవేతరులు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం. సత్యానందం, జనరల్ సెక్రెటరీ కె. ఆమోస్,ఉపాధ్యక్షులు పి.మాద్యూస్,జిల్లా నాయకులు పి.వి ఇమ్మానియేల్ రాజ్,వి.జె.ఆంద్రూస్, ట్రెజరర్ జాయ్ ఎలీషా,మెంబర్ అబ్రహం కళ్యాణ్,కె. సుజ్ఞాన రావ్,వై. దైవామణి పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి

### అంటరానితనం నిర్మూలన కుల వివక్షత పై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్....

### ప్రత్తిపాడు న్యాయమూర్తి కాటం భాను..

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు



ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతిని ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీ కాటం భాను ముఖ్య అతిథిగా విచ్చేసి బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనం గా నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు అధ్యక్షత ఈ కార్యక్రమం నిర్వహించారు నిమ్న జాతుల అభ్యున్నతికి, బడుగు బలహీన వర్గాల పురోభివృద్ధికి పాటుపడిన వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ ని , సుదీర్ఘ కాలం పాటు పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రి గా పనిచేశారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ దేశంలో అంటరానితనం నిర్మూలన కోసం కుల వివక్షత తదితర అంశాలపై సుదీర్ఘ పోరాటం చేసి అలుపెరుగని నాయకుడిగా పేరుందారన్నారు. ఆయన ఆశయ సాధనకు మన మందరం కృషీ చేయాలని మేజిస్ట్రేట్ కాటం భాను అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కార్యదర్శి బొంగుకూరి మధుబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బత్తుల రవికుమార్,సీనియర్ న్యాయవాదులు బుగత శివ, మళ్ళ గంగాధర్ రావు, బత్తిన సింహాచలం , కిలపర్తి శ్రీనివాస్, సింహాద్రి సూరిబాబు, బూరా చిన్నబాబు,బోడపాటి అశోక్ కుమార్,మాదాల మంజూష,రాయి అచ్యుత రామారావు, బెహరా లక్ష్మీ ప్రసన్న మరియు న్యాయవాద గుమాస్తాలు ఎడ్ల వీరాస్వామి, నూకలమంతి నాని పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా శంకుస్థాపనలు- వర్మ జై అంటూ నినాదాలు... జై జనసేన అంటూ కార్యకర్తలు

### - కుమారపురంలో టిడిపి, జనసేన మధ్య వాగ్వివాదం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం కుమార్ పురం గ్రామంలో డిప్యూటీ సియం ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోకవర్గంలో రోజురోజుకు కూటమీ నాయకులు మధ్య బీటలు ఏర్పడుతున్నాయి. ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారి పిఠాపురం నియోజకవర్గంలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడానికి విచ్చేసిన కొణిదల నాగబాబుకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ వర్గీయులకు స్థానిక జనసేన కార్యకర్తలకు మాటల యుద్ధం జరిగింది. కుమారపురంలో రోడ్డు ప్రారంభానికి విచ్చేసిన నాగబాబును టిడిపి కార్యకర్తలు తమ నాయకుడు వర్మను ఎందుకు పిలవడంలేదంటూ నిలదీశారు. అక్కడకు విచ్చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు జై వర్మ... జై టిడిపి అంటూ నినాదాలు చేశారు. జనసేన కార్యకర్తలు సైతం జై నాగబాబు.. జై పవన్... జై జనసేన అంటూ నినాదాలు చేసి కార్యక్రమానికి అంతరాయం కలిగించారు. కార్యకర్తల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావారణం ఏర్పడిరది. ప్రారంభోత్స వాలకు ఏర్పాటుచేసిన శిలాఫకాల్లో ఎక్కడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోగాని, పేరుగాని లేకపోవడంతో వర్మ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను సర్ధిచెప్పి పంపిచడంతో నాగబాబు కార్యక్రమాన్ని మధ్యలోనే విడిచి వెనుదిరిగారు.

## పిఠాపురం నియోజక వర్గం పల్లెలకు రహదారి కళ - నిర్మాణం పూర్తి చేసుకున్న పల్లె పండుగ రోడ్లు

### - కొత్త రోడ్లను ప్రారంభించిన శాసన మండలి సభ్యుడు కొణిదల నాగబాబు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గ్రామీణ రహదారులను శాసన మండలి సభ్యుడు కొణిదల నాగబాబు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా, పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ రోడ్లు నిర్మించారు. శనివారం ఉదయం పిఠాపురం మండలం కుమారపురం హౌసింగ్ లే అవుట్ %-%1లో రూ.15.70 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. రోడ్డు నాణ్యతను పరిశీలించారు. విరవ నుంచి కోలంక, గోకివాడలను కలుపుకొంటూ ఈ రహదారి వెళ్తుంది. ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన పార్టీ పిఠాపురం నియోజక వర్గం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సామజిక వ్యక్త ఏ పి అధికర్ న్యూస్ అధినేత ఎం డి అధికారి ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





స్వతంత్ర ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం, మాజీ భారతదేశ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి నగర పంచాయతీ ఏలేశ్వరం 11వ వార్డులో దళిత యువకులు శనివారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకుడు పైల బోస్, అధికార్ న్యూస్ ఏపీ ఎండి అధికార్ విచ్చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే రోజున 1908 బాబు జగజీవన్ రామ్ జన్మించి భారత స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని భారత రాష్ట్ర ఉప ప్రధానిగా అన్ని వర్గాల ప్రజలకు విశేష సేవలు అందించి అశేష జనాదరణ పొందిన నాయకుడిగా పేరుగాంచారంటే అది కేవలం చదువు వల్లే సాధ్యమని వారన్నారు, ఈనాటి యువతరం ఆయన చరిత్రను అవపాసన పట్టి తరతరాలు చదువు పట్ల శ్రద్ధ వహించి తాము రాణించే రంగాలలో ముందుకెళ్లాలని భావితరాలకు బాటలుగా మారాలని అన్నారు, అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, సీట్లు పంచిపెట్టి బాబు జగజ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో 11వ వార్డుకు సంబంధించిన దళిత యువకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని నినాదాలు ఇచ్చారు.

# అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

ప్రజాభూమి అమలాపురం



జగ్జీవన్ రామ్ అన్నివర్గాల కార్మికులకు ఉపాధి కల్పించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచి న మహోన్నత వ్యక్తి అని పలువురు వైసిపి నాయకులు ప్రస్తుతించారు. మాజీ భారత ఉప ప్రధాని రాజకీయ దురంధరుడు దివంగత బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి కార్యక్రమం సందర్భంగా అమలాపురం గడియారం స్థంబం సెంటర్ లో జగ్జీవన్ రామ్ విగ్రహానికినాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు . బొమ్మి ఇజ్రాయిల్. వైసిపి నాయకులు రెడ్డి సత్య నాగేంద్ర మని. చెల్లుబోయిన శ్రీనివాసరావు. పందిరి శ్రీహరి మట్టపర్తి నాగేంద్ర. సంసానిబుల్లి నానీ. చిట్టూరి పెదబాబు. తోరం గౌతమ్. కట్టుజో సన్నాయి దాసు. శ్రీను. కేత భాను తేజ. విత్తనాల మూర్తి. షేక్ అబ్దుల్ ఖాదర్. షేక్ ఖాజా బాబు. చిక్కాల రవిశంకర్. పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీకి తరలిరండి..

## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపు...

ప్రజాభూమి గోకవరం






రాజమహేంద్రవరం శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన ఆదివారం నిర్వహిస్తున్న భారీ బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకుని, శ్రీరామనవమి శోభయాత్రకు భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణం నుంచి ఆరోవ తేదీన ఆదివారం మధ్యాహ్నం 1:00 గంటకు ఈ బైక్ ర్యాలీ ప్రారంభమై, ఇర్లంకపల్లి బావోజిపేట, గుమ్మాల దొడ్డి, మీదగా కోరుకొండ చేరుకుంటుందని, అక్కడ నుంచి రాజమహేంద్రవరం చేరుకుంటుం దన్నారు. గోకవరం నుంచి రాజమహేంద్రవరం వరకు కూడా ప్రతి గ్రామం నుంచి రామసేన సభ్యులు బైక్ ర్యాలీలో పాల్గొని, ఒక సమూహంగా రాజమహేంద్రవరం చేరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పుష్కర ఘాట్ నుండి మధ్యాహ్నం 3:00 గంటలకు మొదలై ఆర్యాపురం, పేపర్ మిల్, దుర్గగుడి, కంబాల చెరువు, సురుచి జంక్షన్, ఏ.వి. అప్పారావు రోడ్డు, రామాలయం జంక్షన్, తిలక్ రోడ్, ఆర్టీసీ కాంప్లెక్స్, హెరిటల్ షెల్టన్, అవరోడ్డు, తాడితోట, శ్యామల థియేటర్ సెంటర్, త్యాగరాయ గానసభ, గోదావరి గట్టు మీదుగా పుష్కర ఘాట్ చేరుకుంటుందని తెలిపారు. కావున హిందూ బంధువు లందరూ ఈ బైక్ ర్యాలీలో పాల్గొని, జయప్రదం చేయాలని కంబాల శ్రీనివాసరావు కోరారు. అలాగే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై కాషాయ జెండాను ఆవిష్కరించాలన్నారు.

# మృత్యువు ఒడిలో పోరాడి పోరాడి ఫార్మాసిస్టు అంజలి అఖరికి దాని ఒడిలోనే మృతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఫార్మసిస్ట్ అంజలి గత 12 రోజులుగా మృత్యువుతో పోరాడి పోరాడి దాన్ని ఒడిలో చేరడం చాలా బాధాకరమైన విషయమని పలువురు ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. మృత్యువుతో గత 12 రోజుల పాటు పోరాడిన ఫార్మాసిస్టు నాగాంజలి (23) శుక్రవారం మృతి చెందింది. కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి ఏ ఎం జి దీపక్ లైంగిక వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ప్రైవేట్ ఆసుపత్రులలో గాని ప్రభుత్వ ఆసుపత్రిలో గాని పనిచేస్తున్న లేక శిక్షణ పొందుతున్న పారా మెడికల్ సిబ్బందికి రక్షణ కరువైందని ఆ శాఖలో పనిచేస్తున్న యువతులు ఆరోపిస్తున్నారు. పొట్టకూటి కోసం ఎన్నో మైళ్ళు దూరం నుండి శిక్షణ పొందుతూ లేక ఉద్యోగం చేస్తూ గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రజాసేవయే పరమవదిగా భావిస్తూ రేయనగా పగలనకా కష్టపడుతున్న మహిళలను ఈ విధంగా వేధింపులకు గురి చేయడం తట్టుకోలేని మనస్తత్వం గల స్త్రీ మూర్తులకు మృతివే శరణ్యమని భావిస్తున్నారు. లైంగిక వేధింపులకు గురవుతున్న యువతులు తమ బాధను చెప్పుకునే నాధుడే ఈ ప్రైవేటు ఆసుపత్రులలో కరువయ్యారని ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టరాజ్యంగా మీరు మహిళలు అని కూడా చూడకుండా వ్యవహరించడం దేశానికే సిగ్గుచేటని పరిశీలకులు విమర్శిస్తున్నారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా భావించి శిక్షించాలని కోరుతూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సంఘటనపై రాష్ట్ర హెూం మంత్రి వెంటనే స్పందించి బాధితురాలు కుటుంబాన్ని ఆదుకుంటూ ఆమెకు లైంగిక వేధింపులు గురిచేసిన వ్యక్తులను కఠినంగా శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా సంఘాలు గొంతే విజ్ఞప్తి చేస్తున్నాయి. గత నెల 23వ తేదీ నుంచి కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. నాగాంజలి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల్లో పాల్గొన్న.....

## మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రావులపాలెం

రావులపాలెం గ్రామంలో ప్రియదర్శిని కాలనీలో బాబు జగజ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకల్లో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. అక్కడికి విచ్చేసిన ఆయనకు కమిటీ సభ్యులు మరియు యువత అందరూ కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల విగ్రహాలకు ఆయన పూలమాలలు వేశారు. అలాగే కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన నిత్యవసరాల సరుకులు ప్రియదర్శిని కాలనీలో నివాసం ఉంటున్న 50 మంది వితంతువులకు,వృద్ధులకు చిర్ల జగ్గిరెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అంతరం అదే కాలనీలో నివసిస్తున్న గంటి శ్రీను ఇటీవల మరణించడం వలన ఆయన కుమార్తెను పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం :జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి.నిషాంతి

ప్రజాభూమి అమలాపురం



అణగారిన వర్గాల అభ్యు న్నతే ద్యేయంగా హక్కులుకోసం అంట రాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగా లని అంబేద్కర్ కోనసీమజిల్లా జాయిం ట్ కలెక్టర్ టి.నిషాంతి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ కార్యాలయం నందు బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఆమె బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛా లతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ అణగారిన వర్గాలకు సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతిని పురష్క రించుకొని సమతా దివస్ వేడుకలు నిర్వహించామ న్నారు. ఆనాటి సమాజం లోని ప్రజలు అందరి సమానత్వం కోసం నిరంతరం ఆయన శ్రమించారని సమకాలీన వ్యవస్థలో సమూలమైన మార్పుల కోసం, అణగారిన వర్గాల పట్ల ఉన్న వివక్షతను రూపు మాపేందుకు కృషి చేసిన మహనీయుడన్నారు. నేటి యువత ఆయన ఆశయా లను ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని మానవతా విలు వలను పెంపొందించుకొని ఉన్నతమైన జీవనాన్ని గడపాలన్నారు డిఆర్ఓ రాజకుమారి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జగజ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. రక్షణ మంత్రిగా దేశ సార్వ భౌమత్వాన్ని, సమగ్రతను కాపాడటంలో సమాజ సేవతో పాటుగా సామాజిక న్యాయం కోసం పరితపించిన మహా మనిషి అన్నారు. సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావు దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించి దేశ రాజకీయాలలో సుస్థిర స్థానం పొందారని ఆహార కొరతను తీర్చడానికి హరి త విప్లవం కార్యక్రమాన్ని సఫలీకృతం చేశారన్నా రు. దళిత నేత జంగా బాబురావు ప్రసంగిస్తూ ఆయన చూపిన బాటలోనే నేటి యువతరం నడవాలని తద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాలను సులువుగా సాధించ వచ్చునన్నారు. కార్మిక, కర్షక, పీడిత ప్రజల సంక్షేమం, అభివృ ద్ధి కోసం జగజ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశార న్నారు ఆ రోజుల్లో సంస్క రణలకు మూల కార కుడు మహాత్మా జ్యోతి రావు పూలే అయితే, సమానత్వం కోసం, న్యాయం కోసం నిరం తరం శ్రమించిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ అన్నారు.

మరొక నేత సి రామారావు ప్రసంగిస్తూ బాబు జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధు డని సంఘసంస్కర్తగా రాజకీయ వర్గ బీహార్లో వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా, క్యాబినెట్ మంత్రిగా ప్రపంచ రికార్డు సాధిం చారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే వి వి ఆర్ రాజు ఎల్ డి ఎం కేశవ వర్మ డి ఎం అండ్ హెచ్ ఓ ఎం దుర్గా రావు దొర, డిటిఓ రామనాథం జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరిశేషు, కలెక్టరేట్ ఏవో కె కాశీ విశ్వేశ్వరరావు ఎస్ డి సి కృష్ణమూర్తి జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి నరసింహారావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ వసతి గృహ సంక్షేమ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, వసతి గృహ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్: డాక్టర్ చప్పిడి .

ప్రజాభూమి,రామచంద్రపురం.





బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాపు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పాయకరావుపేట పరిశీలకులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప , పెనుగుదురు గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు .కరపలో ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో జిల్లా టిడిపి కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబాతో కలిసి చప్పిడి పాల్గొన్నారు .కరపలో తెలుగుదేశం మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు జనసేన మండలాధ్యక్షులు బండారు మురళి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్ గంగాధర్, కొండబాబుతదితరులతో కలిసి పాల్గొన్నారు. అలాగే పెనుగుదురు లో దొండపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి నారాయణరావు బండారు మురళి తుమ్మలపల్లి గోవిందరాజులు తుమ్మలపల్లి మాచర్లరావ్ కలిసి పాల్గొన్నారు నడకుదురు గ్రామంలో మెండు గోవిందు ఆధ్వర్యంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజా మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. అలాగే భారత ఉప ప్రధానిగా గ్రీన్ రెవల్యూషన్ కొరకు పాటుపడి పాల్గొనడం ఇండో డోపాక్ యుద్ధం సమయంలో రక్షణ శాఖ మంత్రిగా మెరుగైన బాధ్యతలు నిర్వ ర్తించి భారతదేశానికి మంచి కీర్తి ప్రతిష్టలతో తెచ్చిన మహానుభావుడు జగ్జీవన్ రామ్ అని డాక్టర్ చప్పిడి నులుకుర్తి. శ్రీనివాస బాబా కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయ కులు, కార్యకర్తలు, గీసాల వెంకటేశ్వరరావు దమ్ము నూకరాజు తదితరులుపాల్గొని జయ ప్రదం చేశారు. ఈసందర్భంగా పెనుగుదురులో పలువురుకి చీరల పంపిణీ చేశారు.

# దేశానికి జగజ్జీవన్ రామ్ సేవలు వెలకట్టలేనివి:రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్

ప్రజాభూమి,రామచంద్రపురం.






స్వాతంత్ర సమరయోధుడిగా ,సామాజికవేత్తగా ,రాజకీయవేత్తగా బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొనియాడారు. శనివారం బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా రామచంద్రాపురం పట్టణం లోని ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో, రామచంద్రపురం మండలం నరసాపురపు పేట, తాడిపల్లి గ్రామాలలో ఆయన విగ్రహనికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగజీవన్ రామ్ భారతదేశపు మొట్టమొదటి దళిత ఉప ప్రధానమంత్రిగా పనిచేయడం ఆదర్శనీయమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.1971 వ సంవత్సరంలో భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా పనిచేస్తూ క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. ఆయన మొట్టమొదటిగా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా కార్మికులకు మేలు చేసేలా తన బాధ్యతలు నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. 1976లో దేశంలో ఆహార సంక్షోభం తలెత్తినప్పుడు కూడా క్రియాశీలికంగా వ్యవహరించి ప్రజలకు ఆహార సంక్షోభం నుంచి విముక్తి కల్పించారన్నారు. నేటితరం రాజకీయ నాయకులు అంతా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని మంత్రి సూచించారు. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసి పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసాపురపు పేట తాడిపల్లి సర్పంచులు లక్ష్మీ, బాలసుబ్రమణ్యం, ప్రజా ప్రతినిధులు దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం బాబు జగజ్జీవన్ సేవలు నిరూపమానం!

## కుల వివక్ష, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ మహనీయులు.

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి, కాజులూరు.





దేశంలో సామాజిక సమానత్వం కోసం, దేశ సమైక్యత కోసం డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వర్ణించలేనిదని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కాజులూరుతో పాటు , గొల్లపాలెం ,కుయ్యేరు ,ఉప్పు మిల్లి తదితర గ్రామాల్లో జరిగిన జయంతి వేడుకలు కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ పాల్గొని ఆమహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ప్రశంసించారు. తొలుత కాజులూరు మండలంలోని గొల్లపాలెం అరుంధతి పేట, కాజులూరు జగజ్జీవన్ నగర్, కుయ్యేరు గ్రామంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో మంత్రి సుభాష్ పాల్గొని కేకు కోసి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 40 ఏళ్ల పాటు వివిధ శాఖల్లోను, దేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించారన్నారు. బీహార్ లోని వెనుకబడిన నిరుపేద కుటుంబంలో పుట్టి, భారతదేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణం అన్నారు. ముఖ్యంగా దళిత జాతి ఉద్ధరణ కోసం ఉద్యమాలు చేపట్టి, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని విజయవంతంగా చేపట్టారు అన్నారు. దేశంలో కరువు విలయ తాండవం చేసిన రోజుల్లో ఆయన చేసిన కృషి అనితర సాధ్యమన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్యం శ్రీరామచంద్రమూర్తి , యాళ్ళ కృష్ణారావు, చుంద్రు వీర్రాజు చౌదరి ,కూటమి నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లోన్ కోసంభారీగా తరలివచ్చిన దరఖాస్తుదారులు.

ప్రజాభూమి కాజులూరు.



వివిధ కార్పొరేషన్ లోన్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వేలాదిమందికి ఇంటర్వ్యూల్లో ఆశించిన మేర లోన్లు అందని ద్రాక్ష గానే నిరాశ పరిచిన పరిస్థితి ఏర్పడింది. ఈమేరకు శనివారం పలు కార్పొరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి మండల కేంద్రమైన కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంపీడీవో జె. రాంబాబు ఆధ్వర్యంలో పలు బ్యాంకుల అధికారులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాజులూరు మండల పరిధిలో మొత్తం 1741 మంది దరఖాస్తులు చేసుకోగా 973 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్బిఐ గొల్లపాలెం, ఎస్బిఐ కుయ్యేరు, కాజులూరు యూనియన్ బ్యాంకులకు సంబంధించిన బ్యాంకుల మేనేజర్లు , సిబ్బంది ఇంటర్వ్యూ నిర్వహించారు. మండల పరిధిలో నుండి తరలివచ్చిన దరఖాస్తులు కొరకు ఇక్కడ పది రూములను కేటాయించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తులు స్వీకరించేందుకు పది రూములను ఏర్పాటు చేశారు . అయితే ఒకానొక దశలో మాత్రం భారీ స్థాయిలో దరఖాస్తుల ధరలు రావడంతో అదుపు చేయడం కష్టతరమై కొంతమేర గందరగోళం ఏర్పడింది. ఎంతమందిని ఇంటర్వ్యూ నిర్వహించినా కేవలం ఇక్కడ 107మందికి మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రభుత్వం యూనిట్లు మంజూరు చేసింది. వీటిలో కాపు సామాజిక వర్గానికి 32, బీసీ సామాజిక వర్గానికి 62, ఈ బీసీ సామాజిక వర్గానికి 4, రెడ్డి సామాజిక వర్గం 3, కమ్మ సామాజిక వర్గానికి 2, మరో మరో నాలుగు ఇతర బీసీ వర్గాలకు కేటాయించారు. దీంతో కార్పొరేషన్ రుణాలకోసం ఆశావాహులు తిరునాళ్లకు తరలివచ్చినట్లుగా తండోపతండాలుగా వచ్చారు.

కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు ఇవ్వడంతో అదే అదునుగా వేలాది మంది మంది దరఖాస్తు చేసుకున్నారు. తీరా ఇక్కడ ప్రభుత్వం కేవలం 107 మందికి మాత్రమే రుణాలు ఇవ్వడానికి సిద్ధమైంది. దీంతో ఇక్కడికి తరలి వచ్చిన వారికి విషయడంతో నిట్టూరుస్తూ లోన్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ప్రజలు ప్రభుత్వ విధానాన్ని తప్పుపడుతూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం కంటి తుడుపు చర్యగానే ప్రజలు భావిస్తూ నిట్టూర్చుతున్నారు. ఈకార్యక్రమంలో వెలుగు ఏపీఎం సురేష్ ,పంచాయతీల కార్యదర్శులు, మహిళా పోలీసులు, మండల సీఆర్పీలు, వెలుగు సిబ్బంది,పలు బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# దుప్పిన కాపాడిన గ్రామస్తులు

## సురక్షితంగా అడవిలో చేర్చిన ఫారెస్ట్ అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కలసపాడు మండలం సింగరాయ పల్లె గ్రామం వద్దఅడవినుంది పోడదొప్పి గ్రామంలోకి ప్రవేశించగా కుక్కలు దాడి చేయుటకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకొని ఒక రూమ్ లో ఉంచి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె సెక్షన్ అధికారి రమణయ్య మామిళ్ళపల్లి బీట్ అధికారి శ్రీమతి భారతి డాగ్ స్క్వాడ్ అధికారి హసన్, గురయ్యా మరియు ప్రొడక్షన్ ఫోర్స్ సిబ్బంది గ్రామస్తులు అందరూ కలిసి సింగరాయపల్లి గ్రామంలో ఉన్న పొడదుప్పి ని ప్రభుత్వ జీపులో తీసుకొనీ తడుకుచెరువు సమీపాన ఉన్న అడవిలో వదిలారు ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కొత్త వ్యక్తులు గ్రామంలో గాని అడవిలో గాని కనిపిస్తే మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపినారు.

# దీనబంధు అనాధాశ్రమంలో అన్నదానం

ప్రజాభూమి పులివెందుల (లింగాల)



తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తనయుడు, భూమి రెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా లింగాల మండల గ్రామంలో ఉన్నటువంటి దీనబంధు అనాధాశ్రమంలో శనివారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన కేకు టిడిపి నాయకులుకట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధు ల ఆశ్రమం లో అంధులకు సాయి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగాటిడిపి నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రంగసముద్రం గ్రామ పంచాయితీలో బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



రంగసముద్రం గ్రామపంచాయతీ ఒకటవ సచివాలయం నందు పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి బాషా, సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంత్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కులంలో పుట్టిన వీరు స్వాతంత్ర సమరోద్యమంలో చురుకుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వంలో పలు శాఖలలో మంత్రిగా, దేశ మహోన్నత స్థానం అయినటువంటి ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తూ నిన్న జాతులకు అణగారిన దళిత వర్గాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిగా అనేక సేవలందించారని ఇటువంటి మహానుభావులను స్మరించుకోవటం మన కనీస బాధ్యత అని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, తెలుగుదేశం నాయకులు తిరుమల శెట్టి సుబ్బారావు, ఎంపిటిసి ఇస్సాక్, తులసి సురేష్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, విలేజ్ సెక్రటరీ రాజీవ్ రెడ్డి సచివాలయం సిబ్బంది, పలుగురు దళిత నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో టిడిపి నాయకులు గంగిరెడ్డి, శంకర్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, తదితరు టిడిపి నాయకులు ఆయన జన్మదిన కేకను కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి తనయుడు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి ఉన్నత శిఖరాలకు ఎదుగుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వరకు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

# వైఎస్సార్సిపీ పట్టణ ఉపాధ్యక్షుడిగా పార్నపల్లి కిషోర్ నియామకం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల వైఎస్సార్సిపీ పట్టణ ఉపాధ్యక్షుడిగా పార్నపల్లి కిషోర్ ను నియమించినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. ఈ సందర్భంగా పార్లపల్లె కిషోర్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి , పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి. దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, తొండూరు మండలం ఇంచార్జ్ వైయస్ మదనమో హన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకం తో, పార్టీకి చేసిన సేవలను గుర్తించి కౌన్సిలర్ గా , జెసిఎస్ కన్వీనర్ గా ప్రస్తుతం పులివెందుల పట్టణ వైకాపా ఉపాధ్య క్షుడిగా నియమించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. వైకాపా పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ, అహర్నిశలు కష్టపడుతూ పార్టీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అన్నారు.

# డాక్టర్ పసుపులేటి శంకర్ చే కవి సమ్మేళనం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీరామనవమి నాడు పోతన జయంతి వేడుకలు ఘనంగా జరలు న్నాయి ఈ సందర్భంగా శ్రీ భాగవత కవిసమ్మేళనము ఉంటుంది. శ్రీ కోదండరామాలయ ఆవరణములో జరిగే కవిసమ్మేళనములో పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ వ్యాఖ్యతగా పాల్గొననున్నారు అలాగే శ్రీ భాగవతము ప్రశాత్యము గురించి, పోతన సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి విద్వాన్ ముమ్మడి నారాయణరెడ్డి రుక్మిణి సందేశము గురించి, మొల్ల సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి గానుగపెంట మనోజ్ కుమార్ గజేంద్ర మోక్షము గురించి భూతపూరి సుబ్రహ్మణ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ భూతపురి గోపాలకృష్ణ కుచ్చేలోపాఖ్యనము గురించి,సి పి బ్రౌన్ గ్రంధాలయ బాధ్యులు డాక్టర్ జి పార్వతి ప్రహ్లాద చరిత్ర గురించి. ఆచార్య సి శివారెడ్డి వామన చరిత్ర గురించి రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ నీలవేణి రంతిదేవుని చరిత్ర గురించి ప్రసంగిస్తారు.

# ప్రతి భక్తుడికి సీతారాముల కల్యాణం తలంబ్రాలు అందాలి

## అన్నప్రసాదాలు అందించేలా ఏర్పాట్లు టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యపు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం తెలిపారు. ఒంటిమిట్టలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం సమీక్ష, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 120 గ్యాలరీలలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 16 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవం తిలకించేలా 15 ఎల్ ఈడీ స్క్రీన్ లు, ఆలయం , కల్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు సులువుగా గుర్తించేదెలా



సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో 100 సిసి కెమెరాలు, 3 డ్రోన్ లు, 3 కంట్రోల్ రూమ్ లు, దాదాపు 2400 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 13 మెడికల్ టీంలు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెచ్ డి పీపీ - (18), దాస సాహిత్య ప్రాజెక్టు - (4,) అన్నమాచార్య ప్రాజెక్టు- (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మొదటిసారి కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం



జిల్లా రెవెన్యూ, పోలీసులు, టిటిడి అధికారులతో కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఏర్పాట్లను జేఈవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీ జాన్ ఎర్విన్, టిటిడి సీఈ శ్రీ టి వి సత్యనారాయణ, ఎస్ ఈ ఎలక్ట్రికల్ శ్రీ వేంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శ్రీ కెవిఎల్ ఎన్ శాస్త్రి, రవాణా శాఖ జీఎం శ్రీ శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, శ్రీ సెల్వం, శ్రీ శివప్రసాద్, ఎస్టేట్ అధికారి శ్రీ గుణ భూషణ్ రెడ్డి, డిపిపి కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# పారిపోయిన పొగాకు సీడ్స్ కంపెనీ జిపిఐ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతులను ఆదుకోవాలి

## 1000 ఎకరాల పొగాకు రైతులు ఆత్మహత్య లా ?లేక పరిహారమా? సీపీఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఎండకు, వానకు ఆరు గాలం కష్టపడే రైతన్నలను , కల్లబొల్లి మాటలు చెప్పి నమ్మించి పొగాకు సీడ్స్ కంపెనీ జిపిఐ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతుకు నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కేశవ , పిరయ్య లు రైతులకు న్యాయం జరగకపోతే ఉద్యమం తప్పదని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మస్తాన్ ,రవి, కేశవ లు మాట్లాడుతూ బికోడూరు కాశినాయన కలసపాడు , పోరుమామిళ్ల మండలలో గ్రామాలు వెంబడి పొగాకు ఏజెన్సీలు తిరిగి



రైతుకు మంచి లాభం చేకూరుతుంది ఖర్చు తక్కువ అని రైతులకు మాయ మాటలు చెప్పి, పంట పండిన తర్వాత నెలల తరబడి పొగాకు సరుకు వస్తుంది మీరు చెప్పిన రేటు ప్రకారం తీసుకెళ్లండి అని వారి వెంబడి తిరిగి తిరిగి, చివరకు అకాల వర్షాల వలన, గుడారాలు పడిపోవడం, పొగాకు తడిసి ముద్ద కావడం, పొగాకు కంపెనీ వాళ్లకు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడం, చివరకు పారిపోవడం జరిగింది. రైతుకు ఒక ఎకరాకు 25 వేల నుండి 30 వేల వరకు ఖర్చు రావడం జరిగినది., గుడారాలు కర్రలు ఇతర ఖర్చులతో కలుపుకొని కుటుంబం మొత్తం ఈ పొగాకు పంట మీదే ఆధారపడి పది రూపాయలు ఆదాయం వస్తుంది కుటుంబాలు బతుకుతాము అన్న సమయంలో పొగాకు సీడ్ కంపెనీ జిపిఐ వారు రైతులకు చేసిన అన్యాయంతో ఆత్మహత్య శరణ్యం అన్న విధంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు.. ఇలాంటి పరిస్థితులలో కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్న మాటలు ఈ సమయంలో వారి కుటుంబాలను ఆదుకొని ఒక ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని పాలక ప్రభుత్వాన్ని వారు కోరారు అలాగే జిపిఐ కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతులకు డబ్బులు ఇప్పించే విధంగా పాలక ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

# ఉత్తమ దార్శనీక నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్: సగిలి జాకోబ్

ప్రజాభూమి పోరుమామిళ్ల

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి ఆధ్వర్య%శీ%లో పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనంలో దళిత నాయకులు సగిలి జాకొబ్ అధ్యక్షతన భారత తొలి ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జగ్జీవన్ రామ్ గురించి మాట్లా డుతూ మనదేశ ఉత్తమ దార్శనీక నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అందరు ఆయన దేశంకోసం త్యాగముతో చేసిన సేవలను తెలుసుకొని, సమాజంలో విస్తృత పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలవైస్ ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు మాట్లాడుతూ కేంద్ర కేబినెట్ మంత్రిగా



జగ్జీవన్ రామ్ నిర్వహించిన ప్రతి శాఖకు వన్నె తెచ్చారని అలాగే భారత రాజకీయాల్లో దేశాభివృద్ధికై నిర్మాణాత్మక పాత్ర పోషించారని ఆయన అందరి నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత, మైనార్టీ మరియు మాదిగ ఉద్యోగ సంఘ నాయకులు తిరివీధి జయ రాములు. ఈరి బాలజోజి, యంబడి ఈశ్వర్, ముత్యాల ప్రసాద్ రావు, కమలాపురం ప్రసాద్, ఓబులాపురం శోభన్ కుమార్,సగిలి ప్రసాద్ రావు, రాయపాటి పాపయ్య, అన్వర్ బాష, సగిలి గుర్రయ్య, ఈరి ఆనంద్, గుడిమె ఇన్నయ్య, , జి. జోగారావు, నారిపోగు సింహరాయులు, బొజ్జ జయపాల్, దాసరిపల్లె పౌలు, సగిలి రాయప్ప, సగిలి జయచంద్ర, దాసరిపల్లె ప్రసాద్. బొజ్జ విన్సెంట్, గుడిమె సోమయ్య, సిపిఐ.జాల నాగరాజు మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొని జగ్జీవన్ రామ్ ఆశయాల బాటలో నడవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా పోరుమామిళ్ల పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.

# సమాజం గర్వించదగ్గ నేతలు బాబూ జగజ్జీవన్ రామ్, వీణా వీజయరామరాజు

## -ఎస్టీయు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి,యు.సుబ్రమణ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

సమాజం కోసం,ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం జీవితాన్ని ధారపోసిన మహాను భావులు బాబూ జగజ్జీవన్ రామ్, కామ్రేడ్ వీణా విజయ రామరాజు అని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, సిపియస్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యంపేర్కొన్నారు.శనివారం పోరు మామిళ్ల లోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి,వీణా విజయరామరాజు వర్థంతి కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి,నివాళులుఅర్పించిన తదనంతరం రమణారెడ్డి, సుబ్రమణ్యం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాబూ జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ





సంఘ నాయకుడిగా, కమ్యూనిస్టు నాయకుడిగా, ఎమ్మెల్సీగా నిరంతరం విద్యారంగం అభివృద్ధి కోసం వీణా విజయరామరాజు కృషి చేశాడన్నారు. పేద,బడుగు,బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని నమ్మిన వ్యక్తి వీణా విజయ రామరాజు అన్నారు. విద్యారంగ అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి,పరిష్కరించినపుడే సాధ్యమన్నారు .పేస్కేల్స్, పిఆర్సి,డిఎ, ఎఎయస్, ఇంక్రిమెంట్లు,హెచ్ ఆర్ ఎ తదితర సౌలభ్యాల సాధనకోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనివన్నారు.నమ్మిన సిద్ధాంతాల కోసం సర్టిఫికెట్లు రద్దు చేసిన వెనుకడుగు వేయని నిబద్ధతగల నాయకుడన్నారు. ఉపాధ్యాయ సంఘాలను ఏకతాట ి పైకి తెచ్చి,ఉమ్మడి ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ఘనత వీణా సొంతమన్నారు. సిపియస్, జిపియస్,యుపియస్ లను రద్దు చేసి,ఓపియస్ ను పునరుద్ధరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యవ ర్గసభ్యులు శ్రీనివాసులు, మండల ప్రధాన బాధ్యులు పుల్లయ్య, వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్, బి.శ్రీని వాసులు, సీనియర్ నాయకులు కస్తూరి శ్రీనివాసులు, జనార్ధన్ శెట్టి,ఎం.నారాయణరెడ్డి, అబ్దుల్ ఉసేన్ ,జి.రమణారెడ్డి, మూల రామక్రిష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, శివారెడ్డి,ఆనంద్, రఘురామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, బాలరాజు నాయక్,వినోద్ కుమార్, మునెయ్య, గురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన ఖాజావలి పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పుల్లివీడు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్త. గొడుగు ఖాజావలి (42)పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివీడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక గట్టి కార్యకర్తను. కోల్పోవడం జరిగిందని. వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్న ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్న వీరాభి మాని అని. గురువారం రాత్రి తాను పండించిన మిరప పంటను మినీ ఆటోలో తీసుకుని పోతుండగా అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్సిడెంట్ జరిగి చనిపోవడం జరిగిందని. మిరప పంట సరిగా పండక పండిన పంటకు గిట్టుబాటు లేక నాలుగు లక్షల రూపాయలు . అప్పు కావడం జరిగిందని అతని భార్య ఆవేదనతో అన్నారు. ఖాజావలికి.10. సంవత్సరాల వయసు కలిగిన ఒక అబ్బాయి. 5. సంవత్సరాలు వయసు గలిగిన మరో అబ్బాయి ఉన్నాడని. ఒక చిన్న రేకుల షెడ్ లో



కాపురం ఉన్నాడని వారి కుటుంబానికి ఖాజావలి చనిపోవడం వల్ల వారి కుటుంబం అనాధ కుటుంబంగా మారిందని. రాష్ట్ర ప్రభుత్వం ఇతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని. నాగార్జునరెడ్డి అన్నారు.

ప్రజాభూమి



## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



ప్రజా భూమి, తిరుపతి రూరల్

స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, మాజీ భారత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ స్టాఫ్ క్వార్టర్స్ వద్దనున్న జగజ్జీవన్ రామ్ విగ్రహానికి చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుగా పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సమాజానికి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, పేరూరు పంచాయతీ సర్పంచ్ దామినేటి కేశవులు, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, చిన్నియాదవ్, చెంచుమోహన్ యాదవ్, శెల్వం, మల్లారపు వాసు, కరమల్ల వల్లీ, ఓటేరు సుబ్రమణ్యం, రెడ్డెయ్య, నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## అనసూయమ్మ మృతికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు



ప్రజా భూమి, తిరుచానూరు

తిరుచానూరు మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి తల్లి అనసూయమ్మ మృతికి చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు అర్పించారు. శనివారం శ్రీధర్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అనసూయమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

### టూ టౌన్ ఎస్సై డాక్టర్రాజమోహన్ రావు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ప్రజలు సంచరించే ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవించడం ద్వారా ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు, సమాజంలో ప్రతి వ్యక్తి మన చర్యల ద్వారా ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదనే దృక్పథంలో నడుచుకోవాలి దాని ద్వారా సమాజంలో ఒకరిపై ఒకరికి గౌరవం పెరుగుతుంది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం ద్వారా మన సమాజాన్ని మనమే అగౌరపరుస్తున్నట్టుగా ప్రజలందరూ భావించాలి. సమాజంలో మార్పు ఉంటుంది రావాలంటే మనలో మార్పు రావాలి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని అలా కాదని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దీనిని.ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని టూ టౌన్ ఎస్సై. డాక్టర్ ఎం. రాజమోహన్ రావు కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం పోరుమామిళ్ల అంబేద్కర్ సర్కిల్ నందు రోడ్డు భద్రత గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, అతివేగంగా వెళ్లకూడదని తెలపడం తెలియజేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించినట్లయితే 1000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందిన్నారు. ముఖ్యంగా త్రిబుల్ రైడింగ్, మైనర్ బాలురు వాహనాలు నడపడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలపడం జరుగుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతగా నడుచుకోవాలని పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణం లోని రవణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ నందు శనివారం స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి మండల విద్యా శాఖ అధికారులు చంద్రశేఖర్ రావు, రామానాయుడు, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామక్రిష్ణయ్య, రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, విజయానందన్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు బాబూ జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ప్రజాభూమి ముద్దనూరు

ప్రతి వాహన చోదకుడు రహదారుల నియమాలను పాటించాలని సిఐ దస్తగిరి పేర్కొన్నారు. స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో సీఐ దస్తగిరి ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కొత్త రహదారుల మోటర్ చట్టాలను అనుసరించాలని అన్నారు. అలాగే ప్రతి డ్రైవర్ కు లైసెన్సు ఆర్ సి ఇన్సూరెన్స్, తదితర రికార్డులు ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లకు లైసెన్సులు రెకమెండ్ చేసి లైసెన్సు వచ్చే విధంగా సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శీను పోలీసులు, ఆటో డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

## బాబు జగజ్జీవరామ్ 118 వ జయంతి :అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన సీఐ సుబ్బారావు





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాల సంక్షేమానికి అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ అని మార్కాపురం సిఐ సుబ్బారావు అన్నారు. బాబు జగజీవ రామ్ 118 వ జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణం లోని స్థానిక గడియార స్తంభంవద్ద ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగనాయకత్వంలో ఎంఆర్పిఎస్, మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ ఉద్యోగుల సంఘం, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీరామ జయంతికార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసిఘన.నివాళులర్పించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని. ఆయనప్రారంభించారు.ఈ సందర్భంగా దళిత సోదరుల నుద్దేశించి సీఐ సుబ్బారావు ప్రశంగించారు. బాబు జగ్జీవన్ గారి సేవలను కొనియాడారు, వారి ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదుబాబు, టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్, మహాజన సోషలిస్టు పార్టీ మార్కాపురం ఇన్చార్జి పందిటి కాశీ రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షులు ఎనీబేర కిషోర్ మాదిగ, తర్లుపాడు మండల అధ్యక్షుడు తంగిరాల బాబు మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు చార్లెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, నిసనం పాపయ్య మాదిగ, బూదాల ప్రదీప్ మాదిగ, బాల చెన్నయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కవలకుంట్ల నాగేంద్ర మాదిగ, కోడవటి కంటి దాసు మాదిగ,దళిత నాయకులు, ఆదిమూలపు లూకా మాదిగా,గాలిబ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సోదరులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

## భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల

భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను వైకాపా నాయ కులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిప ల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ చైర్మన్లు, చిన్నప్ప, రసూల్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, జేసియస్ ఇంచార్జ్, కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్ లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతం త్ర్యం కోసం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపాడు అన్నారు. ఓటమి ఎరుగని గొప్ప నాయకుడు అన్నారు.1946 నుంచి 1986 వరకు 40 సంవత్సరాల పాటు ఏకధాటిగా బీహార్ లోని ససారం లోక్ సభ నియోజక వర్గం నుంచి ఎన్నికై ప్రపంచ రికార్డును నెలకొల్పాడు అన్నారు.కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సామాజిక ఇన్సూరె న్స్ ప్రవేశ పెట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, పోరెడ్డి జస్వంత్ రెడ్డి, (నాని) మధుసూదన్ రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, కనక, బాల అశ్వర్థ రెడ్డి , రాజు, టి భాష,తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం నగరిగుట్టలో కొలువై ఉన్న అతి పురాతనమైన కోదండరామస్వామి ఆలయం లో ఆదివారం శ్రీరామ నవమి పండుగ పురస్కరిం చుకొని సీతారాముల కళ్యాణం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు అంకాలమ్మ గూడూరు రామచం ద్రారెడ్డి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చెన్నారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహొత్సవాలకు ఉభయ దారులు అంకాలమ్మ గూడూరు రామచంద్రారెడ్డి, దంపుతుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగే శ్రీ రామ నవమి పండుగను పురస్కరించుకొని ఆదివారం కోదండరామస్వామి ఆలయంలో ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకారం తదితర పూజా కార్యక్రమాల అనంతరం వైభవంగా సీతారాముల కళ్యాణ మహొత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంకాలం డీజే, బ్యాండ్ వాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణ పరిధిలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వహకులు పిలుపునిచ్చారు.

## శ్రీ ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక

**సీతారాముల కళ్యాణానికి ఎటువంటి ఇబ్బంది కలవకూడదు**

**ఈనెల 7న బ్రహ్మోత్సవాల ఏర్పాటు**

**పరిశీలనకు మంత్రులు రాక**

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా**

**ప్రసాదాల పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు**

**అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సమర్థి జగన్మోహన్ రాజు**



ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకంగా కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి గవర్నర్ రానున్నట్లు తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సమర్థి జగన్మోహన్ రాజు అన్నారు శనివారం నాడు ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని దర్శించుకున్నారు అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 న శుక్రవారం నాడు జరిగే సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు రాష్ట్ర మంత్రులు రానున్నారని గతంలో ఒంటిమిట్టను స్టేట్ టెంపుల్ గా ప్రకటించి ఒంటిమిట్ట కోదండ రామాలయానికి ప్రత్యేక హోదా తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి దక్కిందని గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారని అలాగే ఏడవ తేదీన బ్రహ్మోత్సవాల పనులను పరిశీలించేందుకు మంత్రులు, ఎమ్మెల్సీలు రానున్నారని ఆయన అన్నారు గతంలో కళ్యాణోత్సవం అనంతరం ప్రసాదాల పంపిణీ జరిగేదని భక్తులు ప్రసాదాలు అందగా చాలా ఇబ్బందులు గురి అయ్యే వారిని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఉండేందుకు ప్రత్యేక ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేసి ముత్యాల తలంబ్రాలు,మజ్జిగ ప్యాకెట్లు, అన్నప్రసాదాలు, అందజేయనున్నట్లు అందుకోసమే ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కొరకు షెల్టర్లను ఏర్పాటు వాహనాలు పార్కింగ్ స్థలాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని ముందుగా స్థానిక హరిత హొటల్ లో స్థానిక సీఐ బాబు, ఒంటిమిట్ట, సిద్ధవటం ఎస్ఐ,ఎంపీడీవో లతో బ్రహ్మోత్సవాల పనులు ట్రాఫిక్ సమస్యపై చర్చించారు అనంతరం స్థానిక నాయకులు మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రముఖ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ, మండల ఉపాధ్యక్షులు బొబ్బిలి రాయుడు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ శివకుమార్,లాయర్ నారాయణ, బీసీ సెల్ నాయకుడు ఎం.వి.రమణ, పత్తి సుబ్బరాయుడు స్థానిక టిడిపి నాయకులతో కలిసి బ్రహ్మోత్సవాలపై సమీక్షించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం, హరినాద్ రెడ్డి, రోశయ్య, మాజీ సర్పంచ్ శ్రీహరి,పసుపులేటి రమణ, కత్తి అయ్యవారయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా జాతీయ సేవా పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఆదరణ వెల్ఫేర్ సొసైటీ సేవా సంస్థ 10 వ వార్షికోత్సవం సందర్భంగా గత 30 సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా అనాథ శవాలకు అంత్యక్రియలు మిగులు భోజనాలు అన్నార్తులకు అందించడం కాశి నాయన ఆశ్రమాల్లో భోజనాలు ఏర్పాటు చేయడం లాంటి, పలు రకాల సేవాకార్యక్రమాలు చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి శనివారం రోజు ఆదరణ వెల్ఫేర్ సొసైటీ ఆఫీసు మార్కాపురం నందు మదర్ థెరిస్సా జాతీయ సేవా పురస్కారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య పిన్నిక శివ మార్కాపురం పట్టణ టి డి పి బీసీ సెల్ అధ్యక్షులు, గొట్టెముక్కల చెన్నకేశవులుచేతుల మీదుగా అందుకోవడం జరిగినది. నన్ను గుర్తించి మదర్ థెరిస్సా జాతీయ సేవా పురస్కారం అందించిన ఆదరణ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు గొట్టెముక్కల చెన్నకేశవులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు



ప్రజా భూమి మార్కాపురం

మార్కాపురం నేడు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకుఅభిమానులుకు ,మద్దతుదారులకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి.శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .కోట్లాది. భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి బీజేపీ పార్టీ నాలుగు దశాబ్దాలకు పైగా అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేసిందన్నారు. పార్లమెంట్ లో 2 సీట్లతో మొదలై నేడు పూర్తి మెజార్టీతో కేంద్రంలో, 20 కి పైగా రాష్ట్రాలలో ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అని కొనియాడారు.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై,దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి సమాజంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేసే దిశగా రాజకీయాలు చేస్తుందన్నారు .సీనియర్ నాయకులైన స్వర్గీయ అటల్ జి, ఎల్ కె. అద్వానీ జి తదితర అగ్రనేతలు చూపిన మార్గంలో పయనిస్తూ.. జగత్ ప్రకాష్ నడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఎన్నో గొప్ప.సంస్కరణలు వచ్చాయన్నారు. దేశ ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యంగా రామ జన్మభూమి, ఆర్టికల్ 371 , ఉమ్మడి పౌరస్మృతి, వక్ఫ్ బిల్లు సవరణ వంటి చారిత్రాత్మక చట్టాలను రూపొందించారన్నారు.

మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677